తరంగాలు
రిపోర్టర్లు కావలెను
అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న ' తరంగాలు ' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.
సంప్రదించండి...
94949 23460


ఎడిటర్ : గడ్డం నాగరాజు
RNI . TELTEL / 2022 / 83463
జాతీయ దిన పత్రిక
# తరంగాలు
Tharangalu Daily News Paper
ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్
బుధవారం
25 డిసెంబర్ 2024
సంపుటి : 02
సంచిక : 188
పేజీలు : 12
వెల రూ.5.00

Epaper : WWW.tharangalu.comEpa
Published From: Hyderabad,Circulated: Hyderabad,Nalgonda,Khammam,Rangareddy,sangareddy,Warangal,Kurnool,Kadapa,Amaravathi,Krishna

## సూర్యుడికి అతి సమీపంగా పార్కర్ ప్రోబ్

- చరిత్ర సృష్టించనున్న నాసా స్పేస్‌క్రాఫ్ట్
- నేటి సాయంత్రం 5.23 కు అరుదైన గట్టం..
- సూర్యుడి కరోనా పై పరిశోధనతో కీలక పరిణామం
- 27వ తేదీన మళ్లీ సిగ్నల్స్ పంపిస్తుందని శాస్త్రవేత్తలు అంచనా



హైదరాబాద్

నాసా ప్రయోగించిన పార్కర్ సోలార్ ప్రోబ్ స్పేస్‌క్రాఫ్ట్ ఇప్పుడు చరిత్ర సృష్టించనున్నది. ఆ స్పేస్‌క్రాఫ్ట్ సూర్యుడికి అత్యంత సమీపంగా వెళ్లనున్నది. అతిభయంకరమైన వాతావరణం, రేడియేషన్‌ను తట్టుకుని ఆ వ్యోమనౌక సూర్యుడి సమీపానికి వెళ్తున్నది. డిసెంబర్ 24వ తేదీన సూర్యుడి బహ్యావలయమైన కరోనాకు -మిగతా 3 లో



## సన్న వడ్లకు రూ.939 కోట్ల బోనస్

- 3.36 లక్షల మంది రైతులకు లబ్ధి
- రూ.10903 కోట్ల ధాన్యం కొనుగోళ్లు
- ముఖ్యమంత్రి కార్యాలయం వెల్లడి

హైదరాబాద్

సన్న రకాల వరి సాగు రైతుల పంట పండింది. ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి ప్రభుత్వం ఇప్పటికే రూ.10,149 కోట్ల ధాన్యం కొనుగోళ్లు చేసింది. ఇచ్చిన మాట ప్రకారం ఈసారి సన్న వడ్లకు రూ.500 బోనస్ చెల్లించిందని ముఖ్యమంత్రి కార్యాలయం మంగళవారం ఒక ప్రకటనలో -మిగతా 3 లో

# మత అల్లర్లకు బీజేపీ సర్కార్ ప్రోత్సాహం

### కార్పొరేట్ల స్వార్థం కోసమే మణిపూర్‌లో అల్లర్లు

- ఖనిజ సంపదను దోచే కుట్ర
- తెలంగాణ ఉద్యమంపై సమగ్ర పుస్తకం రావాలి: నట్, బోల్ట్స్ ఆఫ్ వార్ అండ్ పీస్" పుస్తకావిష్కరణ సభలో సీఎం రేవంత్ రెడ్డి
- హాజరైన ఎంపీ మల్లు రవి, కూనంనేని, బోయినపల్లి తదితరులు

హైదరాబాద్‌తరంగాలు

"బీజేపీ ప్రభుత్వం మత అల్లర్లను ప్రోత్సహిస్తోంది. కార్పొరేట్ల ధనదాహం కోసమే మణిపూర్‌లో అల్లర్లను సృష్టిస్తోంది. అక్కడున్న అపార ఖనిజ సంపదను దోచుకునేందుకు రెండు గిరిజన తెగల మధ్య మారణకాండను ప్రోత్సహిస్తోంది. -మిగతా 3 లో





## కేసీఆర్, హరీశ్ నోటీసులపై స్టే

### భూపాలపల్లి కోర్టు ఆర్డర్ అమలును నిలిపివేసిన హైకోర్టు

హైదరాబాద్‌తరంగాలు

జయశంకర్ భూపాలపల్లిలోని మేడిగడ్డ ప్రాజెక్టు కుంగిపోవడానికి అక్రమాలే కారణమనే కేసులో కింది కోర్టు ఇచ్చిన నోటీసుల అమలును హైకోర్టు నిలిపేసింది. కింది కోర్టులో కేసును కొట్టేయాలంటూ బీఆర్ఎస్ చీఫ్, మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రి హరీశ్‌రావు దాఖలు చేసిన పిటిషన్‌లో హైకోర్టు ఈ మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. -మిగతా 3 లో



## ప్రభుత్వం కుంభకర్ణుడిలా నిద్రపోతోంది

-పెరుగుతున్న ధరలతో ప్రజలకు ఇబ్బందులు
- రాహుల్ మండిపాటు

న్యూఢిల్లీ

నిత్యావసరాల ధరల పెరుగుదలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, రోజువారీ అవసరాల విషయంలో కూడా వారు రాజీ పడి బతకాల్సి వస్తోందని లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఆవేదన వ్యక్తం చేశారు. అధిక ధరలతో ప్రజలు అష్టకష్టాలు పడుతుంటే కేంద్ర ప్రభుత్వమేమో 'కుంభకర్ణుడి'లా -మిగతా 3 లో



## అల్లు అర్జున్ కు 50కిపైగా ప్రశ్నలు

- తొక్కిసలాట ఘటనలో కీలకాంశాలపై చిక్కడపల్లి పోలీసుల విచారణ
- అల్లు అర్జున్ స్టేట్‌మెంట్ రికార్డ్

ముషీరాబాద్‌తరంగాలు

సంధ్య థియేటర్ తొక్కిసలాట ఘటనకు సంబంధించి సినీనటుడు అల్లుఅర్జున్‌ను హైదరాబాద్ చిక్కడపల్లి పోలీసులు కోర్టు ఉత్తర్వులకు అనుగుణంగా సుదీర్ఘంగా విచారించారు. మంగళవారం ఉదయం -మిగతా 3 లో

# పూరిగుడిసె ఉన్నోళ్లకే తొలి విడత ఇండ్లు



- కేంద్రం సాయంతో ఇందిరమ్మ ఇండ్లు
- మంజూరుకోసం 80 లక్షల దరఖాస్తులు
- గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి

హైదరాబాద్, తరంగాలు


ఇంటిజాగ ఉండి పూరి గుడిసెలు, కచ్చ ఇండ్లు ఉన్నవారికే తొలి విడత ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తామని గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేని శ్రీనివాస్‌రెడ్డి వెల్లడించారు. వికలాంగులు, వితంతువులు, తదితర నిరుపేదలకు మాత్రమే తొలి విడతలో ప్రాధాన్యం -మిగతా 3 లో

## గుజరాత్‌లో బరితెగిస్తున్న నేరగాళ్ళు

- 70 ఏండ్ల వృద్ధురాలిపై లైంగికదాడి
- బెయిల్ వచ్చి మళ్లీ అదే మహిళపై అఘాయిత్యం

భరూచ్:తరంగాలు

గుజరాత్‌లో నేరగాళ్లు బరితెగిస్తున్నారు. శాంతిభద్రతలను కాపాడ్డంలో ప్రభుత్వం విఫలం కావడంతో నేరగాళ్లకు అడ్డూఅదుపు లేకుండా పోతోంది. భరూచ్ జిల్లాలో 18 నెలల క్రితం 70 ఏండ్ల వృద్ధురాలిపై అఘాయిత్యానికి పాల్పడ్డ కామాంధుడు ఆ కేసులో అరెస్టయి ఇటీవల బెయిల్ వచ్చి మళ్లీ అదే -మిగతా 3 లో



# ఆగని రూపాయి పతనం

- డాలర్‌తో 85.20కు క్షీణత



**ముంబయి:తరంగాలు**

అంతర్జాతీయ ద్రవ్య మార్కెట్‌లో రూపాయి విలువ పతనం కొనసాగుతోంది. మంగళవారం అమెరికా డాలర్‌తో రూపాయి మారకం విలువ 9 పైసలు క్షీణించి 85.20 కనిష్ట స్థాయికి దిగజారింది. ఇది రూపాయి చరిత్రలోనే అత్యంత పేలవ విలువ. ఇంటర్ బ్యాంక్ ఫారిన్ ఎక్స్ఛేంజ్ మార్కెట్‌లో రూపాయి విలువ 85.10 వద్ద ప్రారంభమైంది. ఇంట్రాడేలో 85.21 కనిష్ట స్థాయిని తాకి.. తుదకు 85.20 స్థాయిలో ముగిసింది. దేశ ఆర్థిక వ్యవస్థలో చోటు చేసుకుంటున్న అత్యంత బలహీనమైన గణంకాలు, స్టాక్ మార్కెట్ల వరుస పతనం, విదేశీ సంస్థాగత పెట్టుబడులు తరలిపోవడం, ఎగుమతుల పతనం, వాణిజ్య లోటు పెరగడం తదితర పరిణామాలు రూపాయి విలువను తీవ్ర ఒత్తిడికి గురి చేస్తోన్నాయని నిపుణులు పేర్కొంటున్నారు. రూపాయి విలువ పడిపోవడంతో దిగుమతులు భారం కావడంతో పాటు విదేశీ అప్పులపై అధికంగా చెల్లింపులు చేయాల్సి వస్తుంది. ఇప్పటికే భారత ఆర్థిక వ్యవస్థలో ప్రమాదకర ఘంటికలు మోగుతోన్న వేళ.. రూపాయి పతనం మరిన్ని చిక్కులను తెచ్చిపెట్టనుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

# లోయలో పడిపోయిన వాహనం.. ఐదుగురు జవాన్లు మృతి



**తరంగాలు-హైదరాబాద్**

జమ్మూకశ్మీర్‌లోని పూంఛ్ జిల్లాలో ఘోర ప్రమాదం జరిగింది. జవాన్లతో వెళ్తున్న వాహనం అదుపుతప్పి లోయలో పడిపోయింది. దీంతో ఐదుగురు జవాన్లు ప్రాణాలు కోల్పోయారు. మరో ఎనిమిది మంది జవాన్లు తీవ్రంగా గాయపడ్డారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. జవాన్ల మృతదేహాలను స్వాధీనం చేసుకున్నారు. గాయపడ్డ జవాన్లను చికిత్స నిమిత్తం సమీప ఆస్పత్రికి తరలించారు. 300 అడుగుల లోతున్న లోయలో జవాన్ల వాహనం పడిపోయింది.

# బరితెగిస్తున్న అమెరికా, ఇజ్రాయిల్



**గాజాతరంగాలు**

మధ్య ప్రాచ్యంలో ఒకదాని తర్వాత మరొకటి వరుసగా పలు దేశాలు అమెరికా, ఇజ్రాయిల్ యుద్ధ కాంక్షకు, దాడులకు గురవుతున్నాయి. పాలస్తీనాలో ఇజ్రాయిల్ ఊచకోతను ప్రతిఘటించిన, నిరసించిన దేశాలపై ఇజ్రాయిల్ వరుసగా దాడులకు దిగుతూ వస్తోంది. గాజా, లెబనాన్, సిరియా, తాజాగా యెమెన్‌లపై దాడులకు పాల్పడుతోంది. పశ్చిమాసియావ్యాప్తంగా ఎక్కడా ఎలాంటి ప్రతిఘటనకు తావు లేకుండా వుండేందుకు అమెరికా అమలు చేస్తున్న కుట్రలో భాగంగానే ఇదంతా జరుగుతోంది. ఆయా ప్రాంతాల్లో గల ప్రగతిశీల ప్రభుత్వాలకు స్వస్తి పలికేలా ఇజ్రాయిల్‌తో కలిసి అమెరికాక చర్యలు తీసుకుంటోంది. గాజాలో మారణహౌమానికి పాల్పడి వందలు వేల సంఖ్యలో అమాయకుల ప్రాణాలు బలిగొంది. ఆ తర్వాత లెబనాన్‌పై దాడులు మొదలుపెట్టింది. రాజధాని బీరుట్‌లో ఇతర జన సమ్మర్థం గల ప్రాంతాల్లో తీవ్రంగా బాంబు దాడులకు దిగింది. పాలస్తీనాకు ఎల్లప్పుడూ సంఘీభావం తెలుపుతూ వచ్చిన మరో దేశం సిరియాలో భూభాగాలను ఇజ్రాయిల్ ఆక్రమిస్తూ వస్తోంది. దేశంలో కొన్ని ప్రాంతాల్లో అమెరికా బలగాలను సిరియా అడ్డుకోలేకపోయింది. పాలస్తీనా భూభాగంలో పాల్పడినట్లుగా తాజాగా సిరియాపై ఇలాంటి ఆక్రమణలకే దిగుతోంది. ఇక మధ్య ప్రాచ్యంలో నిరుపేద దేశాల్లో ఒకటైన యెమెన్‌పై అమెరికా మిలటరీ బలగాలు దాడులు చేస్తున్నాయి. రాజధాని సానాలో పెద్ద ఎత్తున బాంబు దాడులకు దిగాయి.

# విఫల దేశం దిశగా సిరియా

**సిరియాతరంగాలు**

బషర్ అసద్ సిరియాను విడిచిపెట్టి రెండు వారాలకు పైగా గడిచినప్పటికీ ప్రత్యామ్నాయ ప్రభుత్వం ఏర్పడకపోవటంతో సిరియా భవిష్యత్తు ఏమిటనే ప్రశ్నలు ప్రపంచ సమాజాన్ని ఆకర్షిస్తూనే ఉన్నాయి. ఇది శాంతి కి కొత్త అధ్యాయానికి నాంది పలుకుతుందా లేదా అనిశ్చితిలోకి లోతుగా దిగుతుందా అని ఆలోచిస్తోంది.అసద్ రాజీనామా తర్వాత అతన్ని పదవీచ్యుతుడిని చేసిన సంకీర్ణ నాయకుడు, హయత్ తహ్రీర్ అల్-షామ్(హెచ్ టీఎస్) నాయకుడు అబూ మొహమ్మద్ అల్-జులానీ దేశాన్ని ఏకం చేయాలనే తన ఉద్దేశాన్ని ప్రకటించారు. అయితే, అతను ఈ ప్రతిష్టాత్మక లక్ష్యాన్ని సాధించగలడా లేదా అనేది అస్పష్టంగానే ఉంది.సిరియాకు ఐక్యరాజ్యసమితి ప్రత్యేక రాయబారి గీర్ పెడెర్సెన్, అన్ని సిరియన్ వర్గాలు, సమూహాలకు సహకరించాలని పిలుపునిచ్చారు. వారి ఇటీవలి ప్రకటనలు ఆశను కలిగిస్తున్నాయని పేర్కొన్నారు. అదే సమయంలో, దేశంలో "శాంతిభద్రత"లను స్థాపించడంలో తీవ్రమైన సవాళ్లను ఆయన అంగీకరించారు. సిరియా పరిస్థితి వేగంగా అభివృద్ధి చెందుతోంది. దాని భవిష్యత్తును అంచనా వేయడం చాలా కష్టతరం చేస్తుంది. హెచ్ టీఎస్, ఇతర సిరియన్ ప్రతిపక్ష శక్తులతో విస్తృత ఐక్యతను సాధించగలదా అనేది ఒక ముఖ్యమైన ప్రశ్న. ఈ రాడికల్ గ్రూప్ , ఇతర ప్రతిపక్ష ఉద్యమాల మధ్య లోతైన సైద్ధాంతిక విభేదాలు ఏకీకరణకు ప్రధాన అడ్డంకిగా ఉన్నాయి.

ఇటీవల సిరియన్ సాయుధ ప్రతిపక్షం మొహమ్మద్ అల్-బషీర్‌కు కొత్త పరివర్తన ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసే పనిని అప్పగించింది. అయితే, ఈ నియామకం ఇప్పటికే ప్రతిపక్షంలో భిన్నాభిప్రాయాలను



రేకెత్తించింది. ఎందుకంటే అనేక వర్గాలు తమ జోక్యం లేకుండానే ఈ నిర?యం తీసుకున్నారని పేర్కొన్నాయి. ఇటువంటి ఏకపక్ష చర్యలు విభజనలను మరింత తీవ్రతరం చేస్తాయి. రాజకీయ పరివర్తనకు సంబంధించిన బలహీనమైన అవకాశాలను బెదిరిస్తాయి. సహకరించడానికి సంసిద్ధత గురించి హెచ్ టీ ఎస్ ఇటీవల ప్రకటించినప్పటికీ, దాని రాడికల్ ఇస్లామిస్ట్ భావజాలం ఫ్రీ సిరియన్ ఆర్మీ (ఎఫ్ ఎస్ ఏ) పాశ్చాత్య దేశాల మద్దతుగల రాజకీయ నిర్మాణాలవంటి మరింత మితవాద సమూహాలతో సహకరించడానికి ఒక ముఖ్యమైన అవరోధంగా ఉంది. అసద్‌లోని ఉమ్మడి శత్రువు ఒకప్పుడు ఐక్య ప్రతిపక్ష శక్తులను కలిగి ఉన్నప్పటికీ, డమాస్కస్ పతనం తరువాత అధికారం, వనరుల పంపిణీలకుగల అవకాశం అంతర్గత వైరుధ్యాలను తీవ్రతరం చేసింది. నిజానికి సిరియన్ ప్రజలు ఒక నియంతృత్వం నుంచి మరొ నియంతృత్వానికి మారాలని కోరుకోవడం లేదు.ఇంతలో హెచ్ టీఎస్ ప్రతిపక్షంలో నాయకత్వానికి తన వాదనను కొనసాగిస్తూనే ఉంది. ఇతర వర్గాలతో అధికారాన్ని పంచుకునే అవకాశం లేదు. దాని నాయకుడు అల్-జులానీ, ప్రతిపక్షంలో మరిన్ని ఘర్షణలకు దారితీసే పోటీ ప్రయత్నాలను అణచివేస్తారని భావిస్తున్నారు. ఈ సంక్లిష్టతకు ప్రాంతీయ, జాతి గతిశీలత కూడా తోడైంది. దక్షిణ సిరియాలో, గిరిజన సాయుధ సమూహాలు చారిత్రాత్మకంగా అసద్ వంశ అధికారాన్ని తిరస్కరించాయి. ఈ సమూహాలు డమాస్కస్‌లో కొత్త ప్రభుత్వానికి లొంగిపోయే అవకాశం లేదు. తూర్పున, ఉగ్రవాద సంస్థ ఇస్లామిక్ స్టేట్ కి చెందిన అవశేషాలు పనిచేస్తూనే ఉన్నాయి.

# అంబేద్కర్ మాకు ఆరాధ్య దైవం

- అమిత్‌షాను మంత్రివర్గం నుంచి బర్తరఫ్ చేయాలి
- టీపీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్
- ట్యాంక్‌బండ్ అంబేద్కర్ విగ్రహం నుంచి హైదరాబాద్ జిల్లా కలెక్టరేట్ వరకు కాంగ్రెస్ శ్రేణుల భారీ ర్యాలీ

**హిమాయత్ నగర్‌తరంగాలు**

డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ పేరు బీజేపీ నేతలకు ఫ్యాషన్ అయితే తమకు ఆరాధ్య దైవమని టీపీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. పార్లమెంట్‌లో అంబేద్కర్‌పై కేంద్ర హౌంశాఖ మంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలను నిరసిస్తూ అమిత్‌షాను మంత్రివర్గం నుంచి బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేస్తూ టీపీసీసీ ఆధ్వర్యంలో మంగళవారం ట్యాంక్ బండ్ వద్ద ఉన్న డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహం నుంచి హైదరాబాద్ జిల్లా కలెక్టరేట్ వరకు కాంగ్రెస్ శ్రేణులు భారీ ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా టీపీసీసీ చీఫ్ మాట్లాడుతూ రాజ్యాంగాన్ని మార్చాలని బీజేపీ ప్రయత్నిస్తోందని, మనుస్మృతి అమలు చేసేందుకు బీజేపీ, సంఘ్ పరివార్ కుట్ర చేస్తున్నాయని ఆరోపించారు. వెంటనే అమిత్ షాను కేంద్ర మంత్రి పదవి నుంచి బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. అంబేద్కర్‌ను అవమానించిన బీజేపీ




తీరును ప్రజాస్వామ్య రీతిలో ఎండగడుతున్న కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీపై కేసు నమోదు చేయడం సిగ్గుచేటన్నారు. నిత్యం రాజ్యాంగాన్ని తప్పుపట్టే బీజేపీ నేతలు ఇప్పుడు అంబేద్కర్‌ను తూలనాడుతున్నారని విమర్శించారు. రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవడానికి బీజేపీపై కాంగ్రెస్ పెద్ద ఎత్తున పోరాడుతుందన్నారు. ఎంపీ అనిల్ కుమార్ యాదవ్ మాట్లాడుతూ అంబేద్కర్‌ను కించపరుస్తూ అమిత్ షా మాట్లాడిన మాటలు సిగ్గుచేటన్నారు. వెంటనే ఆయన తన పదవికి రాజీనామా చేసి దేశ ప్రజలకు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ సీనియర్ నాయకులు వి.హనుమంతరావు మాట్లాడుతూ ఈ విషయంపై దేశం యావత్తు అట్టుడికి పోతుంటే ప్రధాని నరేంద్ర మోడీ బాధ్యతారాహితంగా తన ట్విట్లతో అంబేద్కర్‌ను కించపరుస్తూ ఎదురుదాడి చేయడం దురదృష్టకరమన్నారు. వర్కింగ్ ప్రెసిడెంట్ అంజన్‌కుమార్ యాదవ్ మాట్లాడుతూ అమిత్ షాను బీజేపీ నుంచి సస్పెండ్ చేసి ప్రధాని మోడీ తన చిత్తశుద్ధిని నిరూపించుకోవాలన్నారు. జాతీయ నాయకుడు కొప్పుల రాజు మాట్లాడుతూ అంబేద్కర్ ప్రవేశపెట్టిన రిజర్వేషన్లతో పదవులు అనుభవిస్తున్న అమిత్ షా, ఆయనను కించపరిచేలా మాట్లాడుతూ మనువాద బలోపేతానికి పునాదులు వేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఉద్యమం మరో స్వాతంత్ర ఉద్యమంలా మారకముందే, అంబేద్కర్‌కు క్షమాపణలు చెప్పి తన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఖైరతాబాద్ పీసీసీ అధ్యక్షులు రోహిన్ రెడ్డి, సమీర్ తదితరులు పాల్గొన్నారు.

# పెరికేడు గ్రామాన్ని రెవెన్యూ మండల కేంద్రంగా ఏర్పాటు చేయాలి

-ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డికి వినతిపత్రం అందజేసిన పెరికేడు గ్రామస్థులు

**తొర్రూరు,24డిసెంబర్,తరంగాలు**

:పెరికేడు గ్రామాన్ని రెవెన్యూ మండల కేంద్రంగా ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డికి పెరికేడు గ్రామస్థులు వినతిపత్రం అందజేశారు. మంగళవారం తొర్రూరు పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో రాయపర్తి మండలంలోని పెరికేడు గ్రామానికి చెందిన ప్రజలు,కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి తమ గ్రామాన్ని రెవెన్యూ మండల కేంద్రంగా ఏర్పాటు చేయాడానికి,సహాయ సహకారాలు అందించాలని వినతిపత్రం అందజేశారు.అందుకు పాలకుర్తి నియోజకవర్గ శాసనసభ్యురాలు యశస్విని



ఝాన్సీ రెడ్డి సానుకూలంగా స్పందించి అధికారులతో చర్చించి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సమస్యను పరిష్కరించే దిశగా చర్యలు చేపడుతానని తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు హమ్య నాయక్,మండల పార్టీ అధ్యక్షులు ఈదులకంటి రవీందర్ రెడ్డి,వర్ధన్నపేట వ్యవసాయ కమిటీ వైస్ చైర్మన్ సరికొండ కృష్ణారెడ్డి,గోవర్ధన్ రెడ్డి,సుదర్శన్ రెడ్డి,పెరికేడు గ్రామ పార్టీ అధ్యక్షులు తీగల సాయిలు,డైరెక్టర్లు ఎండీ ఖాజామియా,మాజీ ఎంపీటీసీ రేణుక యాదగిరి,మండల నాయకులు బండి కుమార్,వెంకటాచారి,మండల సోషల్ మీడియా కో ఆర్డినేటర్ బండి రాజేంద్రాప్రసాద్, మండల నాయకులు బండి కుమార్,వెంకటాచారి, గడ్డం సుధాకర్,ఉబ్బని నవీన్,కందుకూరి నరేందర్, గ్రామ ప్రజలు,తదితరులు పాల్గొన్నారు.

# మత అల్లర్లకు బీజేపీ సర్కార్ ప్రోత్సాహం

(మొదటి తరువాయి)

భారత బలగాలు మణిపూర్‌లో శాంతిని నెలకొల్పలేవా? కేంద్రం తలచుకుంటే శాంతి భద్రతలను నెలకొల్పలేదా? దేశంలో నెలకొన్న భయానక వాతావరణంపై చర్చ జరగాల్సిన అవసరం ఉంది. అప్పుడే దేశంలో శాంతి నెలకొం టుంది" అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. మాజీ ఎమ్మెల్సీ కొంపల్లి యాదవరెడ్డి రాసిన "నట్, బోల్ట్స్ ఆఫ్ వార్ అండ్ పీస్" అనే పుస్తకాన్ని మంగళవారం హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో సీఎం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చైనా దురాక్రమణ, మణిపూర్ అల్లర్లతో పాటు దేశంలో అనేక చోట్ల అప్రకటిత యుద్ధవాతావరణం నెలకొందని ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ తమ అధికారం కోసం అల్లర్లు సృష్టిస్తూ దేశాన్ని తిరోగమనం వైపు తీసుకెళుతోందని ఆరోపించారు. యుద్ధాలనేవి, కష్టాలను, కన్నీళ్లను మిగిలిస్తాయని పేర్కొన్నారు. ప్రస్తుతం దేశంతో పాటు ప్రపంచ వ్యాప్తంగా నెలకొన్న విపత్కర పరిస్థితుల్లో యాదవరెడ్డి లాంటి మేధావి శాంతిని కాంక్షిస్తూ పుస్తకాన్ని రాయడం అభినందనీయని అన్నారు. "చాలా మంది సిద్ధాంతాలు చెబుతారు. కానీ పాటించే వారు మాత్రం కొద్దిమందే ఉంటారు. సీతారాం ఏచూరి, సురవరం సుధాకర్‌రెడ్డి లాంటి వారు హార్డ్ కోర్ కమ్యూనిస్టులు. జైపాల్ రెడ్డి, యాదవ రెడ్డి లాంటి వారు సాఫ్ట్ కోర్ కమ్యూనిస్టులు. దేశంలో పేదలకు అభివృద్ధి ఫలాలను అందించేందుకు వారు పదవుల కోసం కాకుండా, సిద్ధాంతాల కోసం, ప్రజా సమస్యల పరిష్కారం కోసం పని చేశారు. తెలంగాణ ఉద్యమంలోనూ వారి కృషి ఎంతో ఉంది. తెలంగాణ కోసం తెర వెనుక కృషి చేసిన వారి నుంచి ముల్కీ- నాన్ ముల్కీ, తొలిదశ, మలిదశ తెలంగాణ ఉద్యమాలు, తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు వరకు సంపూర్ణ వివరాలతో ఒక పుస్తకాన్ని తీసుకురావాల్సిన అవసరం ఉంది" అని సీఎం ఈ సందర్భంగా అభిప్రాయపడ్డారు. హైదరాబాద్‌లోని అదానీ కంపెనీలో తయారవుతున్న డ్రోన్లను కట్టడి చేసే అధికారం రాష్ట్రానికి లేదనీ అది కేంద్రం పరిధిలో ఉంటుందని స్పష్టం చేశారు. అయితే రాష్ట్ర ప్రభుత్వం వైపునుంచి వాటిని అడ్డుకునేందుకు తమ వంతు కృషి చేస్తామని ప్రకటించారు. కార్యక్రమానికి హాజరైన సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి మాట్లాడుతూ నేడు ప్రపంచంలో అప్రకటిత యుద్ధం నడుస్తోందని ఆందోళన వ్యక్తం చేశారు. రష్యా - ఉక్రేయిన్, ఇజ్రాయిల్-పాలస్తీనాలే కాకుండా అనేక దేశాలు అంతర్యుద్ధాలతో సతమతవుతున్నాయని పేర్కొన్నారు. ఒక దేశం మరొక దేశాన్ని ఆక్రమించుకునే అధికారం ఎవరిచ్చారని ప్రశ్నించారు. ప్రపంచంలోని దాదాపు అన్ని దేశాలు తమ బడ్జెట్లో 40 నుంచి 50 శాతం ఆయుధాలు, రక్షణ కోసమే కేటాయిస్తున్నాయని అన్నారు. గాజాలో జరుగుతున్న మారణకాండకు మన రాష్ట్రంలోని అదానీ కంపెనీలో తయారవు తున్న డ్రోన్లే కారణమనీ, వాటిని కట్టడి చేయడంపై సీఎం దృష్టి సారించాలని కోరారు. ప్రపంచ శాంతి సంఘం అధ్యక్షులు పల్లబ్‌సేన్ గుప్త మాట్లాడుతూ రెండో ప్రపంచ యుద్ధం తర్వాత ప్రజలు శాంతిని కోరుకుంటున్నప్పటికీ, అనేక దేశాలు యుద్ధాల బాటపట్టాయని అన్నారు. వాటిని భారత్‌తో పాటు శాంతిని కోరుకునే వారు అడ్డుకుంటున్నారని పేర్కొన్నారు. సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ ప్రపంచ శాంతిని కాంక్షిస్తూ సరైన సమయంలో యాదవరెడ్డి పుస్తకం రాశారని కొనియాడారు. పార్లమెంట్ సభ్యులు మల్లురవి మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ సర్కార్ అభివృద్ధి, సంక్షేమ పథకాలను పరుగులు పెట్టిస్తున్నదని గుర్తు చేశారు. మాజీ పార్లమెంట్ సభ్యులు బోయినపల్లి వినోద్‌కుమార్ మాట్లాడుతూ మూడో ప్రపంచ యుద్ధాన్ని నివారించడంలో అప్పటి ప్రధాని ఇందిరాగాంధీతో పాటు క్యూబా అధ్యక్షులు ఫెడరల్ క్యాస్ట్రో తదితరులు కృషి చేశారని గుర్తు చేశారు. ఆల్ ఇండియా పీస్ అండ్ సాలిడిరిటీ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ఒబేదుల్లా కోత్వాల్ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో పుస్తక కర్త యాదవరెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నేత వి.హన్మంతరావు, ఎమ్మెల్యే కాలె యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

# అల్లు అర్జున్ కు 50కిపైగా ప్రశ్నలు

(మొదటి తరువాయి)

11.05 గంటలకు అల్లు అర్జున్ తన తండ్రి, నిర్మాత అల్లు అరవింద్‌తో కలిసి చిక్కడపల్లి పోలీస్ స్టేషన్‌కు వెళ్లారు. అల్లు అర్జున్ మామ చంద్రశేఖర్‌రెడ్డి, బన్నీ వాసు వీరితో ఉన్నారు. ఈ మేరకు సెంట్రల్ జోన్ డీసీపీ ఆకాంక్ష్ యాదవ్, చిక్కడపల్లి ఏసీపీ రమేష్ కుమార్, సీఐ రాజునాయక్ ఆధ్వర్యంలో ప్రత్యేక గదిలో అల్లు అర్జున్‌ను విచారించారు. దాదాపు నాలుగు గంటల పాటు సాగిన విచారణలో పలు కీలక విషయాలను పోలీసులు రాబట్టినట్టు తెలుస్తోంది. 50కిపైగా ప్రశ్నలను అల్లు అర్జున్ ముందుంచి ఆయన స్టేట్మెంట్‌ను పోలీసులు రికార్డు చేసినట్టు తెలిసింది. అర్థమయ్యేలా సీన్ రీకన్‌స్ట్రక్షన్ చేయాలని పోలీసులు భావించినట్టు సమాచారం. డిసెంబర్ 4న ఆర్టీసీ క్రాస్‌రోడ్స్‌లోని సంధ్య థియేటర్‌లో అల్లు అర్జున్ నటించిన 'పుష్ప 2' బెనిఫిట్ షో చూసేందుకు భారీగా అభిమానులు రావడంతో జరిగిన తొక్కిస లాటలో రేవతి అనే మహిళ మృతి చెందగా ఆమె కుమారుడు శ్రీతేజ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న విషయం తెలిసిందే. ఈ ఘటనకు కారణమైన దాదాపు 18 మందిపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నారు. అందులో భాగంగా అల్లు అర్జున్ పై బీఎన్‌ఎస్ 118 (1), బీఎన్‌ఎస్ 105, రెడ్‌విత్ 3/5 సెక్షన్ల కింద కేసులు నమోదు చేశారు. కోర్టులో హాజరు పరచగా హైకోర్టు మధ్యంతర బెయిల్ మంజూరు చేసింది. బెయిల్ అనంతరం పోలీసులు అల్లు అర్జున్‌ను విచారణ నిమిత్తం పోలీస్ స్టేషన్ కు రావాల్సిందిగా నోటీసులు జారీ చేయగా మంగళవారం ఆయన పోలీస్ స్టేషన్‌కు హాజరయ్యారు. మొదటగా అల్లుఅర్జున్‌ను ఆ రోజు సంధ్య థియేటర్‌కు వచ్చేటప్పుడు ఎవరి అనుమతి తీసుకున్నారని ప్రశ్నించినట్టు తెలిసింది. పోలీసులు అనుమతి ఇచ్చారని మీకు ఎవరు చెప్పారని, పోలీసులు అనుమతి నిరాకరించి నట్టు మీకు సమాచారం ఇచ్చారా? లేదా?.. తొక్కిసలాటలో రేవతి చనిపోయినట్టు థియేటర్లో ఉన్నప్పుడు తెలిసిందా లేదా అని అడిగినట్టు తెలుస్తోంది. అనుమతి లేకుండా రోడ్డు షో ఎందుకు నిర్వహించారని ప్రశ్నించగా అల్లు అర్జున్ సమాధానం దాటవేశారని తెలిసింది. బౌన్సర్ల గురించి పలుమార్లు ప్రశ్నించినట్టు సమాచారం. సుదీర్ఘంగా విచారించిన అనంతరం మూడు గంటల సమయంలో అల్లు అర్జున్‌ను పోలీసులు పంపించారు. అయితే విచారణ నిమిత్తం అందుబాటులో ఉండాలని ఎప్పుడు పిలిచినా విచారణకు హాజరు కావాలని పోలీసులు అల్లు అర్జున్‌కు సూచించినట్టు తెలిసింది.

# పూరిగుడిసె ఉన్నోళ్లకే తొలి విడత ఇండ్లు

(మొదటి తరువాయి)

ఇస్తామని తెలిపారు. హైదరాబాద్‌లో మంగళవారం గృహనిర్మాణ సంస్థ అధికారులతో సమీక్ష నిర్వహించిన అనంతరం మంత్రి మీడియాతో మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వ ఆర్థికసాయంతో ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని అమలు చేస్తున్నట్టు పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వ బ్రాండింగ్ వేసేందుకు తమకు ఎటువంటి భేషజాలు లేవని తెలిపారు. ఒంద్రం యాప్ ద్వారా ఎంపికకాని నిరుపేదలు ఎవరైనా ఉంటే వారికి రాష్ట్ర ప్రభుత్వం తరపున ఇండ్లు మంజూరు చేస్తామని భరోసా ఇచ్చారు. ఇండ్ల మంజూరుకోసం 80 లక్షల దరఖాస్తులు వచ్చాయని, శాస్త్రీయ పద్ధతుల్లో, అత్యంత పారదర్శకంగా లబ్ధిదారుల ఎంపిక జరుగుతుందని చెప్పారు. ఇప్పటివరకు 32 లక్షల దరఖాస్తుదారుల వివరాలను సేకరించగా, తొలివిడతలో 4.5 లక్షల ఇండ్లు నిర్మించనున్నట్టు తెలిపారు. వచ్చే నాలుగేండ్లలో 20 లక్షల ఇండ్లు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. వచ్చే ఏడాది జనవరి మొదటి వారంకల్లా మొత్తం 80 లక్షలమంది దరఖాస్తుదారుల వివరాలను సేకరిస్తామని, ఇప్పటికే జిల్లాల వారీగా ప్రాజక్టు డైరెక్టర్లను నియమించామని వివరించారు. ఎంపికైనవారికి నాలుగు విడతల్లో రూ.5 లక్షలను చెల్లిస్తామని చెప్పారు. లబ్ధిదారుల ఎంపికకు సంబంధించిన విధివిధానాలను త్వరలోనే వెల్లడిస్తామని, ఫిర్యాదుల స్వీకరణకు ఒకటి రెండు రోజుల్లో వెబ్‌సైట్‌ను ప్రారంభిస్తామని, త్వరలో టోల్‌ఫ్రీ నంబర్‌ను కూడా అందుబాటులోకి తెస్తామని తెలిపారు. గతంలో నిర్మాణం చేపట్టి అసంపూర్తిగా ఉన్న ఇండ్లను కూడా పూర్తిచేస్తామని చెప్పారు. ఇల్లు పొం దేందుకు రేషన్‌కార్డుతో పనిలేదని, యాప్‌లో నమోదుచేసిన వివరాలు, గ్రామసభల ఆధారంగా లబ్ధిదారుల ఎంపిక జరుగుతుందని చెప్పారు.

### మధ్యతరగతి వాళ్లకూ ఇండ్లు నిర్మిస్తాం

నగరానికి నలువైపులా సుమారు 100 ఎకరాలకు తగ్గకుండా భూములను గుర్తించి అల్పాదాయ, మధ్య తరగతి వర్గాలకు కూడా ఇండ్లు నిర్మించే యోచన ఉన్నదని మంత్రి పొంగులేటి తెలిపారు. గతంలో మాదిరిగా ఎల్ఐజీ, ఎంఐజీ, హెచ్ఐజీ గృహాలను నిర్మిస్తామని చెప్పారు. దిల్ (డెక్కన్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్) ఆధ్వర్యంలో చేపట్టిన ప్రాజెక్టుల బకాయి చెల్లించకపోతే ఆ ఆస్తులను స్వాధీనం చేసుకొని వేలం నిర్వహిస్తామని మంత్రి హెచ్చరించారు. ఇప్పటికే గ్రామాల వారీగా రెవెన్యూ అధికారుల నియామకానికి నిర్ణయం తీసుకున్నామని, త్వరలో 1,200 మంది వరకు సర్వేయర్లను కూడా నియమిస్తామని మంత్రి ప్రకటించారు.

# ప్రభుత్వం కుంభకర్ణుడిలా నిద్రపోతోంది

నిద్రపోతోందని మండిపడ్డారు. రాహుల్ ఇటీవల గిరినగర్‌లోని ఓ కూరగాయల మార్కెట్‌ను సందర్శించారు. అక్కడ ఉన్న గృహిణులతో ముచ్చటించారు. ఆహార వస్తువుల ధరల పెరుగుదలతో తాము పడుతున్న ఇబ్బందులను వారు ఆయనకు తెలియజేశారు. ఆ పర్యటనకు సంబంధించిన వీడియోను రాహుల్ మంగళవారం తన సామాజిక మాధ్యమ హ్యాండిల్స్‌లో షేర్ చేశారు. 'కొద్ది రోజుల క్రితం నేను ఓ స్థానిక కూరగాయల మార్కెట్‌ను సందర్శించాను. కస్టమర్లతో కలిసి దుకాణాల వద్దకు వెళ్లినప్పుడు వ్యాపారులతో మాట్లాడాను. సామాన్య ప్రజల బడ్జెట్ ఏ విధంగా క్షీణించిందో, ద్రవ్యోల్బణం ప్రతి ఒక్కరినీ ఎలా ఇబ్బంది పెట్టిందో తెలుసుకున్నాను' అని రాహుల్ ఆ పోస్టులో తెలిపారు. పెరుగుతున్న ధరలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, చిన్న చిన్న రోజువారీ అవసరాలకు సైతం రాజీ పడాల్సి వస్తోందని వివరించారు. 'వెల్లుల్లి, బఠానీ, పుట్టగొడుగులు, ఇతర కూరగాయల ధరలను గురించి మహిళలతో చర్చించాను. ప్రజల అనుభవాలు విన్నాను. కిలో వెల్లుల్లి ధర రూ.400, బఠానీల ధర రూ.120 పలుకుతోంది. ఈ ధరలు ప్రతి ఒక్కరి బడ్జెట్‌ను కుదిపేశాయి' అని రాహుల్ తన పోస్ట్‌లో తెలిపారు. ఇలాంటప్పుడు ప్రజలు ఏం తింటారు, ఎంత ఆదా చేస్తారని ఆయన ఆశ్చర్యం వ్యక్తం చేశారు. 'టీ తాగుతూ మాట్లాడుతుంటే మహిళలు తమ జీవితాలలో ఎదుర్కొంటున్న సమస్యలను వివరించారు. ప్రజల ఆదాయం ఎదుగూ బొదుగూ లేకుండా ఎలా ఉందో, నియంత్రణ లేకుండా ద్రవ్యోల్బణం ఎలా పెరుగుతోందో అర్థం చేసుకున్నాను. పొదుపు చేయడం అసంభవమని, రిక్షా కోసం పది రూపాయలు ఖర్చు చేసేందుకు కూడా ప్రజలు వెనకాడుతున్నారని, ఆ మొత్తం ఆహారం కోసం వినియోగిస్తున్నారని తెలుసుకున్నాను' అని అన్నారు. ద్రవ్యోల్బణ ప్రభావాన్ని ఎదుర్కొంటున్న వారు తమ అనుభవాలను తనతో పంచుకోవాలని రాహుల్ కోరారు. 'ఈ సమస్యతో మీరు ఎలా ఇబ్బందులు పడుతున్నారో చెప్పండి. మార్కెట్ పరిస్థితులు మీకు తెలుసు. మీ వ్యక్తిగత అనుభవాలను మీరు కూడా మాతో పంచుకోండి' అని సూచించారు. కిలో వెల్లుల్లి ఒకప్పుడు రూ.40 ఉండేదని, ఇప్పుడు రూ.400 అయిందని రాహుల్ ఆ పోస్ట్‌లో ప్రస్తావించారు.

# సూర్యుడికి అతి సమీపంగా పార్కర్ ప్రోబ్

(మొదటి తరువాయి)

సమీపంగా పార్కర్ ప్రోబ్ వెళ్లిందని శాస్త్రవేత్తలు చెబుతున్నారు. అయితే భగభగ మండే భానుడికి సమీపంగా ఉన్న కారణంగా.. ఆ స్పేస్‌క్రాఫ్ట్ నుంచి కొన్ని రోజుల పాటు సిగ్నల్స్ అందవని తెలిసింది. ఒకవేళ సూర్యడి అగ్నితాపాన్ని తట్టుకుంటే, ఆ స్పేస్‌క్రాఫ్ట్ డిసెంబర్ 27వ తేదీన మళ్లీ సిగ్నల్స్ పంపిస్తుందని శాస్త్రవేత్తలు అంచనా వేస్తున్నారు. కరోనా లేయర్‌కు సమీపానికి వెళ్లడం వల్ల సూర్యుడు ఎలా పనిచేస్తాడన్న అధ్యయనాన్ని మరింత లోతుగా విశ్లేషించే అవకాశాలు ఉన్నట్లు శాస్త్రవేత్తలు చెబుతున్నారు. శతాబ్దాలుగా సూర్యుడి గురించి ప్రజలు స్టడీ చేశారని, కానీ అతి సమీపం నుంచి ఆ వాతావరణాన్ని ఎవరూ అనుభవించలేదని నాసా శాస్త్రవేత్త డాక్టర్ నికోలా ఫాక్స్ తెలిపారు.

# సన్న వడ్లకు రూ.939 కోట్ల బోనస్

(మొదటి తరువాయి)

పేర్కొంది. సన్న రకాల వరి సాగును ప్రోత్సహించటంతోపాటు బోనస్ చెల్లింపుతో రైతులకు అదనంగా లబ్ది చేకూర్చిందని తెలిపింది. రాష్ట్రంలో దాదాపు 3.36 లక్షల మంది రైతులు ఈసారి సన్న వడ్ల బోనస్ అందుకున్నారని పేర్కొంది. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఇప్పటి వరకు 18.78 లక్షల మెట్రిక్ టన్నుల సన్న వడ్లను ప్రభుత్వం కొనుగోలు చేసిందని వివరించింది. వీటికి అదనంగా ఇచ్చే బోనస్ ప్రకారం రూ.939 కోట్ల బోనస్ చెల్లించాల్సి ఉండగా.. ఇప్పటికే రూ.591 కోట్లు చెల్లించినట్టు తెలిపింది. రాష్ట్రంలో ఇప్పటివరకు 47.01 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేసినట్టు పేర్కొంది. అందులో 28.23 లక్షల మెట్రిక్ టన్నుల దొడ్డు రకం, 18.78 లక్షల మెట్రిక్ టన్నులు సన్న రకమని వివరించింది. గత ఏడాది 2023 ఖరీఫ్ సీజన్‌లో 41.20 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయగా%ా%ఈ ఏడాది అంతకంటే 6 లక్షల మెట్రిక్ టన్నులు ఎక్కువ ధాన్యం కొనుగోలు చేసిందని తెలిపింది. మొత్తం ఇప్పటి వరకు రూ.10903 కోట్ల విలువైన ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేసినట్టు పేర్కొంది. అందులో రూ.10,149 కోట్ల చెల్లింపులు చేసిందనీ, మొత్తం 8.84 లక్షల మంది రైతుల నుంచి ఈసారి ధాన్యం సేకరించిందని తెలిపింది. రాష్ట్రవ్యాప్తంగా ఈసారి 8318 కేంద్రాల్లో కొనుగోళ్లు చేపట్టినట్టు పేర్కొంది. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఈసారి సివిల్ సప్లయిస్ విభాగం పక్కాగా ఏర్పాట్లు చేసిందని తెలిపింది. ఈదురు గాలులు, అకాల వర్షాలకు కూడా రైతులు నష్టపోకుండా తగిన జాగ్రత్తలు తీసుకున్నట్టు గుర్తు చేసింది. కొనుగోలు కేంద్రాల ద్వారా ధాన్యం సేకరణలో కామారెడ్డి, నిజామాబాద్, మెదక్, జగిత్యాల, పెద్దపల్లి, సిద్దిపేట జిల్లాలు ముందు వరుసలో ఉన్నట్టు ముఖ్యమంత్రి కార్యాలయం పేర్కొంది.

# కేసీఆర్, హరీశ్ నోటీసులపై స్టే

(మొదటి తరువాయి)

జయశంకర్ భూపాలపల్లి మొదటి తరగతి జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ కోర్టులో ఎన్. రాజలింగమూర్తి గతేడాది నవంబర్ 7న వేసిన పిటిషన్‌ను కోర్టు కొట్టేసింది. ఈ మేరకు గత జనవరి 12న ఇచ్చిన ఉత్తర్వులను సమీక్ష చేయాలంటూ రాజలింగమూర్తి భూపాలపల్లిలోని సెషన్స్ కోర్టులో పిటిషన్ వేశారు. ఈ కేసులో కేసీఆర్, హరీశ్‌రావుతో పాటు నాటి స్పెషల్ చీఫ్ సెక్రెటరీ రజత్ కుమార్, సీఎంఓ కార్యదర్శి స్మితా సబర్వాల్, ఇంజినీర్ ఇన్ చీఫ్ హరిరామ్, చీఫ్ ఇంజినీర్ శ్రీధర్, మేఘా నిర్మాణ సంస్థ అధినేత కృష్ణారెడ్డి, ఎల్అండ్‌టీ సంస్థలకు గత జులై 10న నోటీసులు జారీ చేసింది. ఆ నోటీసులను కొట్టేయాలంటూ కేసీఆర్, హరీశ్‌రావు వేసిన పిటిషన్‌ను మంగళవారం జస్టిస్ కె.లక్ష్మణ్ విచారించారు. జిల్లా కోర్టు ఇచ్చిన నోటీసులు చట్టపరంగా లేవని పేర్కొన్నారు. ప్రాథమికంగా పరిశీలిస్తే మెజిస్ట్రేట్ ఇచ్చిన ఆర్డర్‌లో జిల్లా జడ్జి జోక్యానికి ఆస్కారం లేదన్నారు. రాజలింగమూర్తికి నోటీసులు ఇచ్చారు. కౌంటర్ వేయాలని ఆదేశించారు. విచారణను జనవరి 7న జరుపుతామన్నారు.

# గుజరాత్‌లో బరితెగిస్తున్న నేరగాళ్లు

(మొదటి తరువాయి)



మహిళపై మరో రెండు సార్లు దారుణానికి పాల్పడ్డాడు. అమోద్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఈ దారుణం జరిగింది. బాధితురాలి ఫిర్యాదుతో కేసు నమోదు చేసుకున్న పోలీసులు కామాంధుల కోసం గాలిస్తున్నారు. డీఎస్పీ పిఎల్ చౌదరి తెలిపిన వివరాల ప్రకారం 35 ఏండ్ల శైలేష్ రాథోడ్ 18 నెలల క్రితం 70 ఏళ్ల వృద్ధురాలిపై లైంగికదాడికి తెగించాడు. దీనిపై ఆ సమయంలో అరెస్టయ్యాడు. ఇటీవల బెయిల్ విడుదలయ్యాడు. అదే మహిళ వ్యవసాయ క్షేత్రంలో ఒంటరిగా ఉన్న సమయం చూసి రెండుసార్లు లైంగికదాడి చేశాడు. పైగా ఈ విషయం ఈ విషయం ఎవ్వరికైనా చంపేస్తానని కూడా బెదరించాడు. దీంతో బాధిత మహిళ మరోసారి పోలీసుల్ని ఆశ్రయించింది. కామాంధుడ్ని అరెస్టు చేయడం కోసం ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసినట్లు డీఎస్పీ తెలిపారు. కాగా, ఇదే జిల్లాలో ఇటీవల వలసకార్మికులు కుటుంబానికి చెందిన 11 ఏండ్ల బాలికపై దారుణంగా లైంగికదాడి జరగడంతో తీవ్రంగా గాయపడి దాదాపు వారం రోజుల తరువాత కన్నుమూసింది.

# అంబేద్కర్ ను అవమానించినందుకు అమిత్ షా క్షమాపణలు చెప్పాల్సిందే




**-రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవడం కాంగ్రెస్ ధ్యేయం**
**-వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు**

**హనుమకొండ,24డిసెంబర్,తరంగాలు:** రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ ను అవమానించేలా పార్లమెంట్ లో అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర హెూంమంత్రి అమిత్ షా ను అరెస్ట్ చేసి జైల్లో పెట్టి,కేంద్ర కేబినెట్ నుంచి అమిత్ షాను బర్తరఫ్ చేయాలని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అన్నారు. మంగళవారం హనుమకొండలోని అంబేద్కర్ చౌరస్తా లో వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు,వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి,స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి లు పాల్గొన్నారు.అనంతరం హనుమకొండ కలెక్టర్ పి ప్రావిణ్యకు కేంద్ర మంత్రి అమిత్ షా డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ మీద చేసిన అనుచిత వ్యాఖ్యల మీద వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు మీడియా సమావేశంలో మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత డా.బీఆర్ అంబేద్కరే మాకు దేవుడని అన్నారు.బాబాసాహెబ్ అంబేద్కర్ పై కేంద్ర హెూం మంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలు బీజేపీ అహంకారానికి నిదర్శనమని, దళిత, గిరిజన, బీసీ, మైనారిటీ ప్రజల మనోభావాలు తీవ్రంగా దెబ్బతీసినట్లే ఆయన వ్యాఖ్యలు ఉన్నాయని అన్నారు. భారత రాజ్యాంగానికి ఇది ఘోర అవమానమని, అమిత్ షా వ్యాఖ్యలతో దేశ ప్రజల మనోభావాలు దెబ్బతిన్నాయన్నారు. అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని రద్దు చేసి మనుస్మృతిని అమలు చేసేందుకు సంఘ్ పరివార్ కుట్రలో భాగమే ఇదంతా అని ఆరోపించారు.ద మనుస్మృతిని బీజేపీ విశ్వసిస్తుంది కాబట్టే అనుక్షణం రాజ్యాంగంపై దాడి చేస్తోందని,రాజ్యాంగ నిర్మాతను ప్రతిసారి హేళన చేస్తోందన్నారు.మన రాజ్యాంగం



మీద,మన జాతీయ జెండా మీద బీజేపీకి గౌరవం లేదని మరోసారి నిరూపితం అయ్యిందన్నారు.అంబేద్కర్ ను అవమానించినందుకు అమిత్ షా వెంటనే క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు.మంత్రి పదవికి తక్షణమే రాజీనామా చేయాలన్నారు. బడుగు బలహీన వర్గాల కోసం తపించే కాంగ్రెస్ లక్షల,కోట్లసార్లు అయినా అంబేద్కర్ పేరు తలుస్తూనే ఉంటుందన్నారు.నిత్యం అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని తప్పుపడుతున్న మీరు, ఇప్పుడు అంబేద్కర్‌ను కూడా తూలనాడుతున్నారని మండిపడ్డారు.స్వాతంత్ర్యం తెచ్చిన గాంధీ,నెహ్రూలను విమర్శిస్తున్న మీరు ఇప్పుడు అంబేద్కర్ వెంటబడ్డారని దుయ్యబట్టారు. అమిత్‌షాపై చర్యలు తీసుకునేంత వరకూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రజల పక్షాన పోరాడుతూనే ఉంటామన్నారు.రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవడానికి ఇప్పటికే బీజేపీపై పోరాడుతున్న కాంగ్రెస్,ఇప్పుడు అంబేద్కర్‌కు జరిగిన అవమానానికి వ్యతిరేకంగా నిరసనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కుడా డా చైర్మన్ ఇనుగాల వెంకట్రామ్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర,జిల్లా, మండల,గ్రామ స్థాయి నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మామునూర్ పోలీస్ స్టేషన్ ఆకస్మిక తనిఖీ





**ఖిలా వరంగల్,24డిసెంబర్,తరంగాలు:** వార్షిక తనిఖీలో భాగంగా మామునూర్ పోలీసు స్టేషన్ ను ఏసీపీ తిరుపతి ఆకస్మికంగా తనిఖీ చేశారు. మంగళవారం నిర్వహించిన ఈ తనిఖీల్లో పెండింగ్ కేసులు,నిందితుల అరెస్ట్,రౌడీ షీటర్ల వివరాలు, రోడ్డు ప్రమాదాల నివారణకు తీసుకుంటున్న చర్యలు కోర్ట్ లో పెండింగ్ లో వున్న కేసులు,వాటికి సంబందించిన దర్యాప్తు వివరాలను,అలాగే స్టేషన్ లో నిర్వహిస్తున్న పలు రకాల రికార్డులను తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలీస్ స్టేషన్ కు ఫిర్యాదు వచ్చిన వెంటనే స్పందించాలని,ప్రజలకు పోలీసులపై వున్న నమ్మకానికి తగ్గాటుగానే పోలీసులు పనిచేయాలని సూచించారు.ఈ తనిఖీల్లో ఇన్స్ స్పెక్టర్ రమేష్, ఎస్ఐ లు శ్రీకాంత్,కృష్ణవేణి,ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రతి వర్గానికి ఆర్థిక భద్రత కల్పించడమే ప్రభుత్వ లక్ష్యం

**-కల్యాణ లక్ష్మీ చెక్కుల పంపిణీలో ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి**






**రాయపర్తి,24డిసెంబర్, తరంగాలు:** రాష్ట్ర ప్రభుత్వం సమాజంలోని ప్రతి వర్గానికీ ఆర్థిక భద్రత కల్పించడమే లక్ష్యంగా అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి చెప్పారు. మంగళవారం మండలంలోని రైతు వేదికలో జరిగిన కల్యాణ లక్ష్మీ,షాధిముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా పాలకుర్తి శాసన సభ్యురాలు యశస్విని ఝాన్సీ రెడ్డి పాల్గొని 45 మంది లబ్ధిదారులకు మంజూరు అయిన 45,00,720 రూపాయల విలువైన చెక్కులను పాలకుర్తి శాసన సభ్యురాలు యశస్విని ఝాన్సీ రెడ్డి పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ పేదల సంక్షేమం కోసం తెలంగాణ ప్రభుత్వం చేపడుతున్న పథకాలను ప్రశంసించారు.తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజలకు ఎంతో మేలు చేస్తోందన్నారు.కల్యాణ లక్ష్మి,షాది ముబారక్ పథకాలు పేద కుటుంబాల్లో కూతుర్ల పెళ్లిళ్ల కోసం ఆర్థిక సాయం అందించడం ద్వారా వారి జీవితాల్లో కొత్త వెలుగులు నింపుతున్నాయని అభిప్రాయపడ్డారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని రూపొందించినవని,వీటిని ప్రతి అర్హుడు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పేదలు,రైతులు,వృద్ధులు,ఇతర వెనుకబడిన వర్గాలకు అండగా నిలుస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో పలువురు స్థానిక ప్రజాప్రతినిధులు, మండల ముఖ్య నాయకులు,ప్రభుత్వ అధికారులు, లబ్ధిదారులు,గ్రామస్తులు,తదితరులు పాల్గొన్నారు.

# చట్టానికి వియోగదారులకు వారధి వరల్డ్ వైజ్ కన్స్యూమర్ రైట్స్ అండ్ ప్రొటెక్షన్

**-ఎంపవరింగ్ కన్జుమర్ ఈజ్ ఎన్ష్యూరింగ్ జస్టిస్**
**-వరల్డ్ వైజ్ కన్జుమర్ రైట్స్ అండ్ ప్రొటెక్షన్ నేషనల్ వైస్ చైర్మన్ డాక్టర్ అనితా రెడ్డి**

**హనుమకొండ,24డిసెంబర్,తరంగాలు:** చట్టానికి వియోగదారులకు మధ్య వారధిగా వరల్డ్ వైజ్ కన్స్యూమర్ రైట్స్ అండ్ ప్రొటెక్షన్ ఉంటుందని వరల్డ్ వైజ్ కన్జుమర్ రైట్స్ అండ్ ప్రొటెక్షన్ నేషనల్ వైస్ చైర్మన్ డాక్టర్ అనితా రెడ్డి అన్నారు.జాతీయ వినియోగదారుల దినోత్సవాన్ని పురస్కరించుకుని వరల్డ్ వైజ్ కన్జుమర్ రైట్స్ అండ్ ప్రొటెక్షన్ ఆద్వర్యంలో నేషనల్ వైస్ చైర్మన్ అండ్ అడ్వైజర్ డాక్టర్ అనితా రెడ్డి అధ్యక్షతన హన్మకొండలోని స్వధార్ ఆశ్రమంలో మహిళలకు,సిబ్బందికి వినియోగదారులు హక్కుల చట్టం 2019, రక్షణ, బాధ్యతలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ అనితా రెడ్డి మాట్లాడుతూ వినియోగదారుల హక్కుల చట్టం పై అవగాహన కల్పించారు.ప్రతి ఒక్కరూ చట్టాల పై అవగాహన కలిగి ఉండాలని అన్నారు.ఒక్క మహిళను అవగాహనపరచడం అంటే కుటుంబాలను అవగాహన పరచడమేనని తద్వారా సమాజాన్ని మోసాల బారినుండి కాపాడడమేనని అన్నారు.ప్రతి ఒక్క వినియోగదారులు మెలుకువలు నేర్చు కోవాలని సూచించారు.ప్రజలను చైతన్యం చేసి ఎవరు మోసపోకుండా చేయడమే తమ లక్ష్యం అని అన్నారు.వరల్డ్ వైజ్ కన్జుమర్ రైట్స్ అండ్ ప్రొటెక్షన్ అవగాహన కార్యక్రమాలే కాక సేవా కార్యక్రమాలు




చేస్తుందన్నారు.బయట తినే పదార్థాలలో జరిగే మోసాలు ఎలా ఉంటాయి అనేది చక్కగా వివరించారు.అలాగే ప్రతి వస్తువు కొన్నప్పుడు బిల్లు, గారంటి కార్డు,వారంటీలను తీసుకోవాలని అప్పుడు మనకు ఏదైనా ఇబ్బందులు ఎదురైనప్పుడు కేసు వేయడానికి ఇవి ఉపయోగపడతాయని ముఖ్యంగా పిల్లలకు, గ్రామీణవాసులకు వినియోగదారుల చట్టం పై అవగాహన కల్పించి ప్రజలు మోసపోకుండా చేస్తానని,ఎవరైనా మోసపోతే వారిచే వినియోగ దారుల కోర్టును వినియోగించుకుని ఎలా బయట పడాలో తెలియచేస్తామని అన్నారు. మోసాలను అరికట్టే ప్రతి పని నాణ్యత పెంపొందించడమేనని అన్నారు. అనంతరం సేవా కార్యక్రమంలో భాగంగా స్వధార్ ఆశ్రమానికి బియ్యం బస్తాలు అందించారు. ఈ కార్యక్రమంలో శైలజ,మహిళలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మాజీ సర్పంచ్ అంగోతు రవి కుటుంబానికి ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు పరామర్శ

**-డీసీ తండాకు చెందిన పలు మృతుల కుటుంబాలకు పరామర్శ**

**వర్ధన్నపేట,24డిసెంబర్,తరంగాలు :** డీసీ తండా మాజీ సర్పంచ్ అంగోతు రవి కుటుంబాన్ని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు పరామర్శించారు. వర్ధన్నపేట మున్సిపాలిటీ పరిధిలోని డీసీతండాకు చెందిన మాజీ సర్పంచ్ అంగోతు రవి అనారోగ్యం కారణంగా ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఇటీవల మృతి చెందారు. మంగళవారం ఎమ్మెల్యే నాగరాజు మృతుడి స్వగృహానికి చేరుకొని బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపి,మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. అదేవిదంగా డీసీ తండాకు చెందిన భూక్యా రాజు ఇటీవలే ఆత్మహత్య చేసుకొని మృతి చెందగా బాధిత కుటుంబాన్ని ఎమ్మెల్యే నాగరాజు పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి తెలిపారు.అనంతరం అంగోతు బీకి,భూక్యా గణేష్ లు ఇటీవల మరణించగా బాధిత కుటుంబాలను ఎమ్మెల్యే నాగరాజు పరామర్శించి మనోధైర్యం కల్పించారు.ఎమ్మెల్యే తోపాటు మున్సిపల్ కమిషనర్ సుదీర్ కుమార్,మాజీ జడ్పీటీసీ సభ్యులు కమ్మగోని ప్రభాకర్ గౌడ్,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అబ్బిడి రాజిరెడ్డి,పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు మైస సురేష్ కుమార్,కౌన్సిలర్లు సమ్మెట సుదీర్ గౌడ్, తుమ్మల రవిందర్,మార్కెట్ డైరెక్టర్ కర్ర మాలతి శ్రీనివాస్ రెడ్డి,యువజన




కాంగ్రెస్ మండల అధ్యక్షులు పత్రి భాను ప్రసాద్, నాయకులు మహ్మద్ అఫ్సర్,మన్నె బాబురావు, పులి శ్రీనివాస్,సిలివేరు శ్రీధర్ యాదవ్, దుబ్బాక శివ,ఖీమా నాయక్,కొండేటి సుధాకర్, కొండేటి బాలకృష్ణ,బెజ్జం పాపారావు, విలాసారాపు వెంకట్,మహిళా నాయకురాలు పాక సుజాత, మహ్మద్ అన్వర్,చీటూరి రాజు,తూల్ల రవి, సూరారపు నిరంజన్,చిలుముల్ల భాస్కర్,స్థానిక నాయకులు, కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.




# రైతు కూలీలను మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం....

**-ఆంక్షలు లేకుండా పథకాలు అందించాలి...**
**-నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది**




**నర్సంపేట డిసెంబర్ 24 తరంగాలు:** గ్రామీణ ఉపాధి హామీ పథకంతో సంబంధం లేకుండా ప్రతి వ్యవసాయ కూలీకి కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన వాగ్దానం ప్రకారం సంవత్సరానికి 12,000 అందజేయాలని నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం పట్టణంలో పెద్ది సుదర్శన్ రెడ్డి విలేకరులతో మాట్లాడుతూ ఎలాంటి ఆంక్షలు లేకుండా కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో ప్రకారము పేదలకు పథకాలను అందించాలన్నారు. 100 రోజులు ఉపాధి హామీ పనులు పూర్తిచేసిన వ్యవసాయ కూలీలకే ఆర్థిక భరోసా కింద 12 వేల రూపాయలు ఇస్తామనడం మోసపూరితమన్నారు. భూమిలేని వ్యవసాయ కూలీలకు ఏటా 12 వేల రూపాయల చొప్పున ఇస్తామని మేనిఫెస్టోలో పొందుపరిచి ఇప్పుడు ఉపాధి హామీ పథకానికి లింకు పెట్టడం ఏంటని ప్రశ్నించారు. సంవత్సరకాలంలో 100 రోజులు ఉపాధి హామీ పూర్తి చేసిన ఒకటి రెండు శాతం మాత్రమే గ్రామాల్లో ఉంటారని మిగతా కూలీలకు మొండిచేయి చూపినట్లేనని అన్నారు. ఒకటి రెండు ఎకరాల లోపు ఉన్న సన్న చిన్న కారు రైతులకు జాబు కార్డు ఉన్నా అనర్హులుగా చేసే కుట్ర ప్రభుత్వం పన్నుతుందని అన్నారు. ఉద్యమ నాయకుడు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ చెప్పిన విధంగా వ్యవసాయానికి ఉపాధి హామీని అనుసంధానం చేస్తే ఇలాంటి పరిస్థితి వచ్చేది కాదన్నారు. కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో పెట్టిన విధంగా ప్రతి వ్యవసాయ కూలీకి ఎలాంటి ఆంక్షలు లేకుండా ప్రతి ఏటా 12 ఆర్థిక సహాయం అందించాలన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే వ్యవసాయ కూలీలకు సంవత్సరానికి 12,000 రూపాయల ఆర్థిక సహాయం చేస్తామని చెప్పి అధికారంలోకి వచ్చాక రేవంత్ ప్రభుత్వం ఇప్పుడు వందరోజుల ఉపాధి హామీ పని పూర్తి చేసిన ఉపాధి కూలీలకు మాత్రమే 12 వేల ఆర్థిక సహాయం అందజేస్తామని ఆంక్షలు పెట్టడం మోసపూరితమన్నారు తెలంగాణ రాష్ట్రంలో ఒక గుంట నుండి ఆపై ఎంతో కొంత వ్యవసాయ భూమిని కలిగి ఉన్న సన్న చిన్న కారు రైతులే ఎక్కువగా ఉన్నారని తమ భూమిలో పని చేసుకుని మిగిలిన రోజులలో ఉపాధి పనులకు పోతూ జీవనం కొనసాగిస్తున్నారని ఇలాంటి క్రమంలో అట్టి కుటుంబం 100 రోజుల పని దినాలు ఎలా పూర్తి చేస్తుందని ప్రశ్నించారు. ఉపాధి హామీ పనులు జరిగిన గడిచిన సంవత్సర కాలంలో ఏ గ్రామంలో పరిశీలించినా రెండు శాతంకు మించి వందరోజుల పని దినాలు పూర్తిచేసిన కూలీలు లేరని ఇలాంటి ఆంక్షలు పెట్టి కొద్దో గొప్పో వ్యవసాయ భూమి కలిగిన వ్యవసాయ కూలీలకు ఈ పథకానికి దూరం చేయాలని రేవంత్ ప్రభుత్వం కుట్ర చేస్తుందన్నారు. వ్యవసాయానికి ఉపాధి హామీ పథకాన్ని అనుసంధానం చేసి ఉంటే ఆ రైతు తన సొంత భూమిలో పనిచేసుకున్న కూలి దినాలు పరిగణలోకి తీసుకునేది కావున వ్యవసాయానికి ఉపాధి హామీ పథకాన్ని అని సన్మానం చేయాలని లేదా జాబు కార్డు కలిగిన ప్రతి వ్యవసాయ కూలీకి సంవత్సరానికి 12 వేల ఆర్థిక సహాయం అందించాలని డిమాండ్ చేశారు వరి పండించిన ప్రతి రైతుకు క్వింటాకు 500 రూపాయల బోనస్ ఇస్తామని ఎన్నికల ముందు చెప్పి ఇప్పుడు సన్నరకం పండించిన వారికే బోనస్ అని బుకాయించడం రైతుల పట్ల కాంగ్రెస్ పార్టీకి ఎలాంటి ప్రేమ ఉందో కనపడుతోందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీలు 420 హామీలు అమలు అయ్యేవరకు బీఆర్ఎస్ పార్టీ పోరాటం చేస్తూ ప్రజలకు అండగా ఉంటూ ప్రజావ్యతిరేక ప్రభుత్వాన్ని అడుగడుగునా ఎండగడతామని పెద్ది సుదర్శన్ రెడ్డి హెచ్చరించారు.

## జీడిమెట్ల థర్మో కేబుల్ కంపెనీలో నూతన వేతన ఒప్పందం



**కుత్బుల్లాపూర్ డిసెంబర్ 24 (తరంగాలు)** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం జీడిమెట్ల పారిశ్రామికవాడలో థర్మో కేబుల్ కంపెనీలో నూతనంగా వేతన ఒప్పందము జరిగింది. ఈ వేతన ఒప్పందము డిప్యూటీ కమిషనర్ ఆఫ్ లేబర్ శ్యాంసుందర్ రాజు సమక్షంలో వేతన ఒప్పందము అగ్రిమెంట్ చేసుకున్నారు. మూడు సంవత్సరాల కాలానికి గాను పది వేల రూపాయలు,ముగ్గురిని కాంట్రాక్ట్ కార్మికులను రెగ్యులరైజ్ చేయడం కోసం నిర్ణయించారు.వీటితో పాటు ప్రతి సంవత్సరానికి రెండు జతల డ్రస్సులు రెండు జతలు బూట్లు టూర్ అలవెన్స్ ఫ్యామిలీ మెంబర్ కు సంవత్సరానికి రెండు లక్షల హెల్త్ ఇన్సూరెన్స్ తో పాటు ఒక నెల జీతం బోనస్ షిఫ్ట్ అలవెన్స్ వీడియో పాయింటు ఇస్తామని కంపెనీ యాజమాన్యం అగ్రిమెంట్ ద్వారా లిఖితపూర్వక హామీ ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా థర్మో కేబుల్ యూనియన్ అధ్యక్షులు చింతల నాగరాజు.... మాట్లాడుతూ థర్మో కేబుల్ అన్ని యూనిట్లలో కంటే టాప్ అగ్రిమెంట్ అని నాగరాజు అన్నారు.అగ్రిమెంటు మంచిగా అయినందున థర్మో కేబుల్ యాజమాన్యాన్ని యూనియన్ అధ్యక్షులు నాగరాజు అభినందించారు.ఈ కార్యక్రమంలో కంపెనీ వైస్ ప్రెసిడెంట్ రమేష్ వర్మ, హెచ్ఆర్ అడ్మిన్ మనోహర్ హెగ్డే, విప్పి ఆపరేషన్ మనోజ్ అగర్వాల్, వైస్ ప్రెసిడెంట్ ఫిలిప్స్ జనరల్ సెక్రెటరీ వెంకట్ రెడ్డి, జాయింట్ సెక్రటరీలు మచన్ ఖాన్, భాస్కర్ రెడ్డి, సిహెచ్ సురేష్, ఆర్గనైజింగ్ సెక్రటరీలు పీకే మాలిక్ దాస్, ట్రెజరర్ మూర్తి లు ఉన్నారు.ఈ కార్యక్రమము ఆర్టీసీ ఎక్స్ రోడ్ డిప్యూటీ కమిషనర్ ఆఫ్ లేబర్ శ్యాంసుందర్ రాజు డీసీఎల్ సమక్షంలో జరిగింది.

## అమిత్ షా కేంద్ర హోం మంత్రి పదవికి రాజీనామా చేయాలి

**-తెలంగాణ అంబేద్కర్ సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షులు కంజర్ల మహేష్**



**వర్ధన్నపేట ప్రతినిధి ,24డిసెంబర్,తరంగాలు :** కేంద్ర హోం మంత్రి అమిత్ షా తక్షణమే తన పదవికి రాజీనామా చేసి యావత్తు భారతదేశ ప్రజలకు బహిరంగ క్షమాపణలు చెప్పాలని తెలంగాణ అంబేద్కర్ సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షులు కంజర్ల మహేష్ డిమాండ్ చేశారు.మంగళవారం నియోజకవర్గ కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కంజర్ల మహేష్ మాట్లాడుతూ భారత పార్లమెంటులో విశ్వజ్ఞాని భారతరత్న బాబా సాహెబ్ అంబేద్కర్ ను అవమానించే విధంగా పార్లమెంటులో భారత హోంశాఖ మంత్రి అమిత్ షా వ్యాఖ్యలు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు.అమిత్ షా ఎంపీ,కేంద్ర మంత్రిగా పార్లమెంటులో కూర్చున్నది భారత రాజ్యాంగం మీద ప్రమాణం చేసి అనే విషయాన్ని మరవద్దని హితువు పలికారు.రాజ్యాంగం విలువ తెలియని అమిత్ షా కు ఎంపీ, కేంద్ర మంత్రిగా కొనసాగే నైతిక అర్హత లేదన్నారు.అంబేద్కర్ అంటే జ్ఞానం,జ్ఞానం అంటే అంబేద్కర్ అని,అంబేద్కర్ ప్రతిరూపమే భారత రాజ్యాంగం అని చెప్పారు.అంత గొప్ప వ్యక్తి పట్ల ఆయన రాసిన రాజ్యాంగం పై ప్రమాణం చేసి పార్లమెంటులో అడుగుపెట్టి ఆయనపై ఇలాంటి అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదని అన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ వర్ధన్నపేట నియోజకవర్గ ఎస్సీ విభాగం ప్రధాన కార్యదర్శి చంద్రమౌళి,తెలంగాణ అంబేద్కర్ సంఘం వరంగల్ జిల్లా కోఆర్డినేటర్ తాటికాయల వివేకానంద, మండల అధ్యక్షులు అమర్,తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు బియ్యం అందజేసిన మార్కెట్ చైర్మన్



**కేసముద్రం,డిసెంబర్ 24, (తరంగాలు)** కల్వల గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన ఎదునూరి లక్ష్మి,ఆరేపు సాయిలు కుటుంబాలకు కేసముద్రం వ్యవసాయ మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి అందించిన బియ్యాన్ని స్థానిక నాయకులు 50 కిలోల చొప్పున మంగళవారం అందజేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామాధ్యక్షుడు గండి శ్రీనివాస్,మాజీ ఎంపీటీసీ గంట అశోక్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు ఓరుగంటి శ్రీనివాస్,బొడ్డు బిక్షం,జల్లే లచ్చయ్య,వీరస్వామి,హరీష్,నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు దేశ భవిష్యత్తుకు పునాదులు కావాలి





**-వీర్ బాల్ దివాస్ 2024 పాఠశాలలో పాల్గొన్న డాక్టర్ వన్నాల వెంకట రమణ**




**వరంగల్ ప్రతినిధి ,24డిసెంబర్,తరంగాలు :** చిన్న తనంలోనే హిందూ ధర్మం పట్ల జోరవర్ సింగ్ తొమ్మిదేళ్ల, ఫాతే సింగ్ ఆరేళ్ళ ప్రాయంలో విధేయుత,నమ్మకాన్ని చాటింపచేశారని,వారిని స్ఫూర్తిగా తీసుకుని భావి భారత పౌరులుగా విద్యార్థులు అదే ధైర్యంతో, ఆత్మ విశ్వాసం అలవారుచుకుని మీరు ధర్మం కోసం నిలబడి మీ భవిష్యత్ కొరకు ఎదుగుతూ,దేశ భవిష్యత్తు కొరకు పునాదులు కావాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు,వీర్ బాల్ దివాస్ రాష్ట్ర కో కన్వీనర్ డాక్టర్ వన్నాల వెంకట రమణ అన్నారు.దేశ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ సూచన మేరకు వరంగల్ నగరంలోని కొత్తవాడ రైసింగ్ సన్ హై స్కూల్ లో గోవింద్ సింగ్ అధ్యక్షతన వీర్ బాల్ దివాస్ కార్యక్రమాన్ని జరిపారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు,వీర్ బాల్ దివాస్ రాష్ట్ర కో కన్వీనర్ డాక్టర్ వన్నాల వెంకట రమణ పాల్గొన్నారు.అనంతరం వెంకట రమణ చిన్నారులను ఉద్దేశించి మాట్లాడుతూ ఆడుకోవాల్సిన వయసులో జోరవర్ సింగ్,ఫాతే సింగ్ ధర్మం కోసం నిలబడి తాత,తండ్రి స్ఫూర్తితో పోరాటంలో పాల్గొన్నారని తెలిపారు.చిన్న తనంలోనే హిందూ ధర్మం కోసం నిలబడి,ఇస్లాంలోకి మారితే రాజులుగా ప్రకటిస్తారని చెప్పిన వారు దేశం కోసం,సనాతన ధర్మం కోసం వీర మరణం పొందారని అన్నారు.1704 వ సంవత్సరంలో జరిగిన సంఘటనలు గత ప్రభుత్వాలు మరిచిపోయినా ప్రధాని నరేంద్ర మోదీ వారి త్యాగాలను గుర్తుచేసుకుంటూ,వారి త్యాగాలకు చిహ్నంగా వీర్ బాల్ దివాస్ ను అధికారికంగా ప్రకటించారని తెలిపారు.ఈ కార్యక్రమంలో రైజింగ్ సన్ పాఠశాల కరెస్పాండెన్స్ షణ్ముఖ చారి,కన్వీనర్ వీర్ బాల్ దివాస్ వరంగల్ జిల్లా సర్దార్ గోవింద్ సింగ్,23వ డివిజన్ అధ్యక్షులు తోట సురేష్,భాజపా జిల్లా నాయకులు ముంద్రాతి వెంకటేశ్వర్లు,కొంతం సంగీత్, సాంబరాజు కమలాకర్,కందకట్ల మల్లిఖార్జున్,గుంటుక శ్రీధర్, ఆడెపు దేవేందర్,భాజపా శ్రేణులు,పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరం



**జఫర్గడ్ డిసెంబర్ 24(తరంగాలు) :** మండలంలోని తిడుగు గ్రామంలో జిల్లా పశు గణాభివృద్ధి సంస్థ, పశుసంవర్ధక శాఖ వారి ఆధ్వర్యంలో ఉచిత గర్భకోశ వ్యాధుల చికిత్సశిబిరం, గాలికుంటు వ్యాది నివారణ టీకాల కార్యక్రమము నిర్వహించడం జరిగింది.ఈ పశు వైద్య శిబిరంను ఉప్పుగల్ పశువైద్యాధికారి డాక్టర్ కాకుమాను శ్రీనాథ్ హాజరై రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ లింగనిర్ధారణ వీర్యముతో కృత్రిమ గర్భధారణ చేయించినచో ఆడ దూడలు మాత్రమే పుట్టుతాయని దీనిని రైతు సోదరులు సద్వినియోగం చేసుకోవాలని కోరడం జరిగింది. ఈ శిబిరంనకు వచ్చిన పాడి పశువులకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేయడం జరిగింది ఈ శిబిరంలో 46పశువులు రాగా 16ఎదుకు రాని 23 దూడలకు నట్టల నివారణ మందులు 4గెదేలకు కృత్రిమ గర్భధారణ 9గర్భకోశ వ్యాధులకు చికిత్సలు జరిపారు. శిబిరంలో గోపాలమిత్ర సూపర్వైజర్ వై .రాజేశ్వర్ రావు, గోపాలమిత్రులు చిలువెరి నగేష్,కత్తుల లచ్చయ్య , గుజ్జరి రాజు,ట్రైనింగ్ గోపాలమిత్ర దివ్య, గ్రామ పాడి రైతులు పాల్గొని విజయవంతం చేశారు.

# మధర్ సేవా ట్రస్ట్ "ఆధ్వర్యంలో నిరుపేదలకు దుస్తులు పంపిణి

**-ఖమ్మం జిల్లా తిరుమలాయపాలెం మండలం,సుబ్లేడు.**

**-మదర్ సేవా సంస్థ వ్యవస్థాపకుడు మందడి ఇజ్రాయిల్.**




పాలేరు ఆర్సీ 24డిసెంబర్(తరంగాలు) మండలంలోపేదలకు దుస్తుల పంపిణీ కార్యక్రమం సంస్థ వ్యవస్థాపకులు శ్రీ మందడి. ఇజ్రాయిల్, కార్యదర్శి శ్రీగండమళ్ళ.యెషయా సమర్పణలో ప్రత్యేక ఆహ్వానితులు. శ్రీయస్కే .సిలార్ సాహెబ్ మండలాభివృద్ధాధికారి, తిరుమలాయపాలెం మండలం.అలానే...శ కూచిపూడి.జగదీష్., సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్, తిరుమలాయపాలెం, మండల పోలీసధికారి వారి చేతుల మీదుగా నిరుపేదలకు దుస్తులు పంపిణి చేసి ఉత్తమసేవకు నిదర్శనంగా నిలచారు. ఈ సందర్భంగా ఎం పిడిఓ ప్రసంగిస్తు అందరు సేవాగుణంను అలవర్చుకోవాలని సెలవిచ్చారు.మండల ప్రజలకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు.ఎస్ ఐ జనదిష్ , మండలంలో శాంతి భద్రతలకు ప్రజలందరు సహాకరించాలని కోరారు. అపరిచివ్యక్తులతో అప్రమత్తంగా ఉండాలని జాగ్రత్తలు సూచనచేశారు.సుబ్లేడు మాజీ సర్పంచ్ శ్రీమందడి.ఇజ్రాయిల్ ప్రసంగిస్తు నాకు రాజకీయంగా జన్మనిచ్చిన నాఊరుకు ఎంత చేసినా రుణం తీరదన్నారు. పేదప్రజలంటే నాకు పంచ ప్రాణమన్నారు. శ్వాస ఉన్నంతకాలం ప్రజాసేవలో ఉంటానని ,ప్రజలే నాజీవితమని తనగురించి వివరించారు.

# ఘనంగా క్రిస్మస్ వేడుకలు

**-ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్**



కేసముద్రం,డిసెంబర్ 24, (తరంగాలు) తెలంగాణ ప్రభుత్వము ఈ సంవత్సరం కూడా క్రైస్తవ సోదరులకు ప్రేమ విందు కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.కేసముద్రం మండల కేంద్రంలోని ఎంపీడీవో ఆఫీసు నందు గల స్త్రీ శక్తి భవనములో ఘనంగా క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ భూక్య మురళీ నాయక్ పాల్గొని క్రైస్తవులకు ముందస్తుగా క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఏసుప్రభు కరుణాకటాక్షములతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని కోరారు.క్రైస్తవులు క్రీస్తు చూపించిన ప్రేమతో చేసే సేవలు,వైద్యసేవలు, విద్యా సేవలు మరువలేనివి అని అన్నారు.నేను కూడా క్రిస్టియన్ స్కూల్ లోనే చదువుకున్నాని జ్ఞాపకం చేశారు.దేవుని దయతో ప్రజలందరి ఆశీస్సులతో సేవ చేసే భాగ్యం కల్పించిన మన నియోజకవర్గ ప్రజలందరూ చిరకాలం గుర్తుంచుకొనేల శక్తివంచన లేకుండా సేవలు అందిస్తానని హామీ ఇచ్చారు. అనంతరం క్రిస్మస్ కేక్ కట్ చేసి మండల ప్రజలందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. కేసముద్రంలో క్రైస్తవులకు ఉన్న సమస్యలను త్వరలోనే శాశ్వత పరిష్కారం చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో కేసముద్రం ఏ.ఎం.సి, చైర్మన్ గంట సంజీవ రెడ్డి, మహబూబాబాద్ రూరల్ సిఐ సర్వయ్య, ఎమ్మార్వో దామోదర్,కేసముద్రం ఎస్ఐ మురళీధర్ రాజ్,డిసిసి వైస్ చైర్మన్ అంబటి మహేందర్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అల్లం నాగేశ్వరరావు, టౌన్ ప్రెసిడెంట్ రావుల మురళి, పిఎసిఎస్ మాజీ చైర్మన్ బండారి వెంకన్న,ఏ.పి.వో. వెంకన్న,బండారు దయాకర్, వేముల శ్రీనివాస్ రెడ్డి, నరేటి కొమురయ్య,నూకల వెంకన్న,మిట్టగడుపుల యాకూబ్, రాంబాబు,పందుల సారయ్య,యూత్ కాంగ్రెస్ నాయకులు అల్లం గణేష్, మహేందర్, హాజరైన ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ జిల్లా పాస్టర్స్ అండ్ లే లీడర్స్ ఫెలోషిప్ అధ్యక్షులు మరియు సి.సి.ఓ.సి. కమిటీ సెక్రటరీ బిషప్ పిల్లి కుమారస్వామి పాల్గొని క్రైస్తవులకు ప్రేమ విందు ఇచ్చి అధికారికంగా క్రిస్మస్ వేడుకలు జరిపిన తెలంగాణ ప్రభుత్వానికి



కృతజ్ఞతలు తెలియజేశారు.కేసముద్రం మండల్ పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షులు పాస్టర్ అప్పాల పేతురు,ఎలుక ప్రభు జీవన్, మునిగే జోసెఫ్ సురేష్, ధరావత్ లాల్ సింగ్ ,కాతా ఫిలిప్,కే.వి.రూబేన్ పాల్, బిర్రు జెకర్యా,వల్లందాస్ సుధాకర్, ఆర్.సామ్యూల్, ఇసంపల్లి పేతురు, మరియు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్ధి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ ధ్యేయం

**-ఇల్లందలో అంతర్గత రహదారుల నిర్మాణ పనులు ప్రారంభం**



వర్ధన్నపేట ప్రతినిధి ,24డిసెంబర్,తరంగాలు : నియోజకవర్గంలోని అన్ని గ్రామాల అభివృద్ధి ధ్యేయంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో వర్ధన్నపేట ఎమ్మెల్యే నాగరాజు కృషి చేస్తున్నారని వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నరుకుడు వెంకటయ్య అన్నారు.మంగళవారం మండలంలోని ఇల్లంద గ్రామంలో ఎస్.డి.ఎఫ్ నిధులతో చేపట్టిన అంతర్గత రహదారి నిర్మాణ పనుల ప్రారంభోత్సవానికి వర్ధన్నపేట తహసీల్దార్,ఇల్లంద గ్రామ ప్రత్యేకాధికారి విజయ్ సాగర్,ఎంపీడీఓ వెంకటరమణ,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అబ్బిడి రాజిరెడ్డి,మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఎద్దు సత్యనారాయణ లతో కలిసి వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నరుకుడు వెంకటయ్య ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఐదు లక్షల పైగా ఎస్.డి.ఎఫ్ నిధుల ద్వారా అంతర్గత రహదారి నిర్మాణ పనులు చేపట్టడం జరిగిందన్నారు.స్థానిక ఎమ్మెల్యే నాగరాజు ప్రత్యేక చొరవ తీసుకొని నియోజకవర్గంలోని ప్రతి మారుమూల పల్లెను సైతం అభివృద్ధి చేసే విధంగా ప్రభుత్వం నుండి నిధులు మంజూరు చేపించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో



పంచాయతీ కార్యదర్శి రామారావు, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పోషాల వెంకన్న గౌడ్,మైనారిటీ విభాగం మండల అధ్యక్షులు అక్బర్, మండల యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు కుల్ల యాకాంతం, ఇల్లంద, కొత్తపల్లి, ల్యాబర్తి గ్రామ పార్టీ అధ్యక్షులు శ్రీనివాస్, తాళ్లపెల్లి యాదగిరి, మహేందర్, రాజరాజేశ్వర దేవాలయ చైర్మన్ మైదం బుచ్చిమల్లు, సీనియర్ నాయకుకు గుంటి కుమారస్వామి, సాయిలు, తాటికాయల రాములు, ఎద్దు రాజేంద్రప్రసాద్,సుంకరి లక్ష్మీనారాయణ, బ్రహ్మచారి,బొమ్మెర స్వామి, జనార్దన్, నాంపెల్లి కుమార స్వామి,సీసీ గోలి కొమురయ్య, మండల అధ్యక్షురాలు ఎడ్ల అరుణ,పద్మ,ఆకుల స్రవంతి,కత్తి స్రవంతి, స్వప్న,రమ్య,కాంగ్రెస్ పార్టీ నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ రాజ్యంలోనే రైతులకు సమస్యలు పరిష్కారం..

**-భూ భారతి వల్లే రైతులకు న్యాయం**

**-బానోత్ సైదా నాయక్ నేలకొండపల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్..**



పాలేరు ఆర్సీ .24 డిసెంబర్ (తరంగాలు). టిఆర్ఎస్ (బి ఆర్ ఎస్) ప్రభుత్వం 2020లో తెచ్చిన ధరణి పోర్టల్ ను రద్దుచేసి కొత్తగా తెలంగాణ భూ భారతి 2024లో కొత్త చట్టం అమల్లోకి తేవడం వల్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణం సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి, కాంగ్రెస్ పార్టీ కూసుపంచి మండల సీనియర్ నాయకులు. నేలకొండపల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ సైదా నాయక్ హర్ష వ్యక్తం చేశారు. కొత్త ఆర్ఓఆర్ చట్టాన్ని తీసుకుని రావడం పట్లా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కొత్త చట్టం ఒక చారిత్రాత్మకమైన రోజు అని, మనిషికి భూమికి విడదీయని అనుభవం ఉందన్నారు. ధరణి వల్ల లక్షలాది సమస్యలను తీసుకొచ్చింది. ధరణి పోర్టల్ ద్వారా అనేకమంది రైతులకు అనేక అవకతవకలు జరిగి చాలామంది సన్న కారు, చిన్న కారు రైతులు ,ఇబ్బంది పడ్డారు అని తెలిపారు. ఈ భూ భారతి వల్ల రైతుల భూములు.ప్రభుత్వ భూములు, అసైన్మెంట్ భూములు, ఇనాం భూములు,సాదా బైనామా, సీలింగ్ , ఇతరత్రా భూములకు పూర్తి భద్రత కల్పించడం జరుగుతుందని తెలిపారు. రైతులకు ప్రజలకు సులువుగా ఉండే ఈ భూభారతి ప్రభుత్వం తేవడం వల్ల పట్ల సంతోషం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. ఇందిరమ్మ రాజ్యం అంటేనే ప్రజల రాజ్యం అని భానోత్ సైదా నాయక్ అన్నారు.

# భారత రాజ్యాంగ నిర్మాత బీఆర్ అంబేద్కరే మాకు దేవుడు

**-అంబేద్కర్ పై అమిత్ షా చేసిన వ్యాఖ్యలు బీజేపీ అహంకారానికి నిదర్శనం**

**-వర్ధన్నపేట మార్కెట్ కమిటీ చైర్మన్ నరుకుడు వెంకటయ్య**

వర్ధన్నపేట ప్రతినిధి ,24డిసెంబర్,తరంగాలు రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ ను అవమానించేలా ఇటీవల పార్లమెంట్ లో అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర హోంమంత్రి అమిత్ షా ను అరెస్ట్ చేసి జైల్లో పెట్టి,కేంద్ర కేబినెట్ నుంచి బర్తరఫ్ చేయాలని కాంగ్రెస్ పార్టీ ఎస్సీ విభాగం వరంగల్ జిల్లా అధ్యక్షుడు,వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నరుకుడు వెంకటయ్య డిమాండ్ చేస్తూ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కరే మాకు దేవుడని,బాబాసాహెబ్ అంబేద్కర్ పై కేంద్ర హోం మంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలు బీజేపీ



అహంకారానికి నిదర్శనమని అన్నారు.అమిత్ షా వ్యాఖ్యలు దళిత,గిరిజన,బీసీ,మైనారిటీ ప్రజల మనోభావాలు తీవ్రంగా దెబ్బతీసినట్లే ఉన్నాయని మండిపడ్డారు.భారత రాజ్యాంగానికి ఇది ఘోర అవమానమని,అమిత్ షా వ్యాఖ్యలతో దేశ ప్రజల మనోభావాలు దెబ్బతిన్నాయని అన్నారు. అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని రద్దు చేసి మనుస్మృతిని అమలు చేసేందుకు సంఘ్ పరివార్ కుట్రలో భాగమే ఇదంతా జరుగుతుందన్నారు.మనుస్మృతిని బీజేపీ విశ్వసిస్తుంది కాబట్టే అనుక్షణం రాజ్యాంగంపై దాడి చేస్తోందని,రాజ్యాంగ నిర్మాతను ప్రతిసారి హేళన చేస్తోందని ఆరోపించారు.మన రాజ్యాంగం మీద,మన జాతీయ జెండా మీద బీజేపీకి గౌరవం లేదని మరోసారి నిరూపితం అయిందన్నారు.అంబేద్కర్ ను అవమానించినందుకు అమిత్ షా వెంటనే క్షమాపణలు చెప్పాలన్నారు.మంత్రి పదవికి తక్షణమే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.

# క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపిన మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్




మిర్యాలగూడ ఆర్సీ, డిసెంబరు 24(తరంగాలు): ప్రేమ మరియు కరుణ ద్వారా మానవాళిలో ఆనందాన్ని నింపిన ఏసు క్రీస్తు జీవితం అందరికీ ఆదర్శప్రాయమని మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్ తెలిపారు.మిర్యలగూడమున్సిపల్ పరిధిలోని క్రైస్తవ సోదరులకు మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్ మంగళవారం ఒక ప్రకటనలో క్రిస్మస్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.ఏసు క్రీస్తు జన్మదినమైన క్రిస్మస్ పర్వదినాన్ని ప్రజలంతా సుఖసంతోషాలతో జరుపుకోవాలని ఆయన ఆకాంక్షించారు.

తరంగాలు Tharangalu Daily News Paper

# ఎస్ వి పాఠశాలలో ఘనంగా ప్రీ క్రిస్మస్ వేడుకలు

**-ఎస్వీఎస్ ప్రిన్సిపాల్ రాందాస్**

**-రైతు దినోత్సవం పురస్కరించుకొని మహిళా రైతుకు సన్మానం**

**కేసముద్రం,డిసెంబర్ 24, (తరంగాలు)** కేసముద్రంలోని శ్రీ వివేకానంద ఉన్నత పాఠశాలలో ముందస్తు క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థులు చక్కని వేషధారణతో అలరించారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ కోల రాందాస్ మాట్లాడుతూ క్రిస్మస్ పండుగ యొక్క ప్రాముఖ్యతను వివరించారు.అలాగే రైతు దినోత్సవం పురస్కరించుకొని చిట్టి అనే మహిళ రైతును ఘనంగా శాలువా సన్మానించారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ రాందాస్ మాట్లాడుతూ దేశానికి వెన్నెముక రైతు అని,రైతు లేనిదే మానవ మనుగడ అసాధ్యమని అన్నారు.రైతు పంట పండించడం వల్లే మానవులు సుభిక్షంగా జీవించగలుగుతున్నారని తెలిపారు.పంట చేతికి రావాలి అంటే రైతు ఆరుగాలం కష్టపడతారని,తీరా పంట చేతికి వచ్చే సమయంలో కూడా కొన్ని సందర్భాలలో అతివృష్టి, అనావృష్టి, వాతావరణ పరిస్థితుల వల్ల చేతికి రాకుండా పోయిన సందర్భాలు కూడా ఉంటాయని ఆవేదన వ్యక్తం చేశారు.కానీ రైతు అలాంటి కష్టాలన్నింటికీ ఓర్చి మనకు ఆహారం అందిస్తున్నారని కొనియాడారు.రైతును కాపాడుకోవాల్సిన బాధ్యత మన అందరి పైన ఉన్నదని,అలాగే రైతు యొక్క ప్రాముఖ్యతను విద్యార్థులకు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో





ప్రధానోపాధ్యాయులు డీన్ సుధాకర్, పిఈటీ ఉపాధ్యాయులు వెంకటరెడ్డి, లావణ్య, రజిత, నర్సింగం వెంకటేష్,ఇన్చార్జి లు మౌనిక,శ్రావణి తదితరులు పాల్గొన్నారు.

# సీపీఐ శత జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలి.

**-రామ్మూర్తి నాయక్**

**పాలేరు ఆర్సీ.24డిసెంబర్ (తరంగాలు).** ఈ నెల 26 వ తేదిన సీపీఐ శత జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అజ్మీరా రామ్మూర్తి నాయక్ అన్నారు. మంగళవారం సీపీఐ గైగోళ్లపల్లి గ్రామ శాఖ కార్యదర్శి తేలు పిచ్చయ్య అధ్యక్షతన జరిగిన పార్టీ మండల కౌన్సిల్ సమావేశానికి వారు ముఖ్య అతిథిగా హాజరయ్యారు .ఈ సందర్భంగా మాట్లాడుతూ.. 26 వ తేదీన ఖమ్మం భక్త రామదాసు కళాక్షేత్రంలో జరగబోయే సీపీఐ శత జయంతి ఉత్సవాలు జయప్రదం చేయాలని అన్నారు. పేద ప్రజల హక్కుల కోసం, వారి సంక్షేమం కోసం నిరంతరం సిపిఐ పనిచేస్తుందని, దున్నే వానికే భూమి కావాలని, తెలంగాణ సాయుధ పోరాటం నడిపి, వేలాది ఎకరాలను పేదలకు భూములు పంచిన చరిత్ర కమ్యూనిస్టు పార్టీదని, ఎందరో కమ్యూనిస్టు యోధులు



ఈ పార్టీ కోసం తమ ప్రాణాలు త్యాగం చేశారని, వారిని స్ఫూర్తి గా తీసుకొని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. భూమి కోసం, భుక్తి కోసం, విముక్తి కోసం ఎన్నో పోరాటాలు కొనసాగించారని, త్యాగాల పోరాటాల చరిత్ర కలిగిన పార్టీ సిపిఐదేనన్నారు. ఇది అజరామరమని, దేశంలో పేదరికం ఉన్నంతవరకు కమ్యూనిస్టు వారికి అండగా పోరాడుతూనే ఉంటుందని దీని కోసం ప్రతి ఒక్కరు పాటుపడాలని, పార్టీ పుట్టిన రోజును పండుగ దినంగా జరపాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి భూక్యా నరసింహ, సహాయ కార్యదర్శి జిల్లా లింగయ్య, గిరిజన సమాఖ్య జిల్లా నాయకులు జగన్, సీపీఐ జిల్లా సమితి సభ్యులు గుండెపంగు మల్లేష్, లాల్ సింగ్ తండా శాఖ కార్యదర్శి శ్రీకాంత్, నాయకులు జిల్లా శంకర్, అల్లి వెంకటేశ్వర్లు, ప్రసాద్, పాండు రంగాచారి, బొడ్డు నవీన్, వెంకటయ్య, జిల్లా గురవయ్య, తేలు వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# భారత రాష్ట్రపతి ద్రౌపతి మూర్ముకు లేఖ

**-జిల్లా కలెక్టర్ పి. ప్రవీణ్య కు మెమోరాండం**

**హన్మకొండ ప్రతినిధి డిసెంబర్ 24 (తరంగాలు)** ప్రపంచ దేశాలు మన రాజ్యాంగాన్ని ప్రశంశిస్తుంటే అమిత్ షా రాజ్యాంగ నిర్మాతను అవమానించడం చాలా దుశ్చర్య..ఏఐసీసీ,పీసీసీ ఆదేశాల మేరకు హనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో చేపట్టిన నిరసన కార్యక్రమంలో పాల్గొన్న హనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి,స్టేషన్ ఘనపూర్ శాసనసభ్యులు కడియం శ్రీహరి, వర్ధన్నపేట శాసనసభ్యులు కే ఆర్ నాగరాజు కూడా చైర్మన్ ఇనగాల వెంకట్రాంరెడ్డి తోలుత అంబేద్కర్ జంక్షన్ వద్ద భారత రాజ్యాంగ నిర్మాత డా బి ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళిలు అర్పించారు.అమిత్ షా ను వెంటనే భర్తరఫ్ చేయాలనీ పెద్ద ఎత్తున నిరసన తెలిపారు.ఈ సందర్భంగా మీడియా ఉద్దేశించి మాట్లాడుతూ...మొదటి నుంచి బీజేపీ ప్రభుత్వం మత తాత్వాన్ని ప్రేరేపిస్తూ,కాంగ్రెస్ పార్టీ పై విషం చీమ్ముతుందన్నారు.గతంలో కాంగ్రెస్ గాంధీ కుటుంబంపై అనచిత వాక్యలు చేసి తీరు,పార్లమెంట్ సాక్షిగా అంబెద్కర్ పై అమిత్ షా మాట్లాడిన తిరుపై ఇప్పటి వరకు బీజేపీ ప్రభుత్వం స్పందించక పోవడం చాలా దురదృష్టకరమని



అన్నారు.ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం స్పందించి కేంద్ర మంత్రి మండలి నుంచి తొలగించాలని లేదంటే పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చెప్పాడుతామని తెలిపారు.కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే లు,నాయకులు భారత రాష్ట్రపతి ద్రౌపతి మూర్ముకు లేక రాసి జిల్లా కలెక్టర్ పి. ప్రవీణ్య కు మెమోరాండం అందించారు.ఈ కార్యక్రమంలో టీపీసీసీ సభ్యులు బత్తిని శ్రీనివాస్ రావు,ఈ.వి. శ్రీనివాస్ రావు,జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ మొహమ్మద్ అజీజ్ ఖాన్,టీపీసీసీ నాయకులు కూచన రవళి,బొద్దిరెడ్డి ప్రభాకర్ రెడ్డి,బిన్నీ లక్ష్మణ్, ఏం.పి. ఆనంద్,మిర్జా అజీజ్జుల్లా బేగ్,బంక సరళ,పింగిలి వెంకటరం నర్సింహా రెడ్డి,డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ,డాక్టర్ పులి అనిల్ కుమార్,



తోట వెంకట రాజ్ కుమార్,బొమ్మనపల్లి అశోక్ రెడ్డి,తౌటం రవీందర్ రెడ్డి,బొజ్జ సమ్మయ్య, మొహమ్మద్ అంకుష్,బంక సంపత్ యాదవ్, నాయిని లక్ష్మా రెడ్డి,బిళ్ళ రమణా రెడ్డి మరియు కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు,నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## క్రైస్తవులకు క్రిస్మస్ కానుకలు అందజేసిన యువజన కాంగ్రెస్ నాయకులు

**-చర్చిలలో బ్లాంకెట్లు పంపిణీ చేసిన మండల యూత్ అధ్యక్షులు భాను ప్రసాద్**





**వర్దన్నపేట ప్రతినిధి 24 డిసెంబర్,తరంగాలు :** క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకొని యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో నియోజకవర్గంలోని చర్చిలలో క్రైస్తవులకు క్రిస్మస్ కానుకగా బ్లాంకెట్లు పంపిణీ చేస్తున్నట్లు యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు పత్రి భానుప్రసాద్ తెలిపారు.మంగళవారం వరంగల్ జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు కేఆర్ దిలీప్ రాజ్ ఆదేశాల మేరకు వర్దన్నపేట మండలంలోని ల్యాబర్తి,చెన్నారం గ్రామాలలోని చర్చిలలో నిరుపేద క్రైస్తవులకు బ్లాంకెట్లు అందజేశారు.ఈ సందర్భంగా యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు భానుప్రసాద్ మాట్లాడుతూ వరంగల్ జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు దిలీప్ రాజ్ జిల్లాలోని సుమారు 250 పైగా చర్చిలలోని నిరుపేదలకు బ్లాంకెట్లను క్రిస్మస్ కానుకగా పంపిణీ చేసేందుకు మండలాల వారిగా బాద్యులను నియమించి పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. అదేవిదంగా ప్రస్తుత చలి కాలంలో వృద్ధులు చలి తీవ్రతను తట్టుకోలేని పరిస్థితి ఉన్నందున పేద క్రైస్తవులకు ఉలెన్ బ్లాంకెట్లను పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు.చర్చిలలో క్రిస్మస్ సందర్భంగా నిరుపేదలకు బ్లాంకెట్లను పంపిణీ చేయడం హర్షణీయమని,జిల్లాలోని 250 పైగా చర్చిలలో ఉన్న నిరుపేదలకు బ్లాంకెట్లు అందజేస్తున్న దిలీప్ రాజ్ ను చర్చి పాస్టర్లు,సంఘ పెద్దలు అభినందించారు.ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు బర్ల సతీష్, రాకేష్, విలాసారపు వెంకట్,ల్యాబర్తి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిలుముల భాస్కర్,కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆకులపెల్లి చేరాలు,నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## క్రిస్టమస్ కానుకగా క్రైస్తవ సోదర, సోదరీమణులకు బ్లాంకెట్ ల పంపిణీ

**హన్మకొండ ప్రతినిధి డిసెంబర్ 24 (తరంగాలు)** వరంగల్ జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు కేఆర్ దిలీప్ రాజ్ ఆదేశాల మేరకు మంగళవారం క్రిస్టమస్ కానుకగా సుమారు 250 చర్చుల పరిధిలోని క్రైస్తవ సోదర, సోదరీమణులకు దిలీప్ రాజ్ బహుకరించిన బ్లాంకెట్ లను బాధ్యులుగా నియమించిన





యువజన కాంగ్రెస్ నాయకుల ద్వారా పంపిణీ చేసిన జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు కర్ర హరీష్ రెడ్డి.ఈ కార్యక్రమంలో జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి గడ్డం వరుణ్,కట్కూరి రేవంత్,వర్ధన్నపేట నియోజకవర్గ అధ్యక్షులు ఆవుల పవన్ కళ్యాణ్, ఉపాధ్యక్షులు బొక్కల ప్రమోద్, బస్కే ప్రణయ్, హసన్ పర్తి మండల అధ్యక్షులు వీర సుధాకర్, అయినవోలు మండల అధ్యక్షులు కత్తి సుధీర్, వర్ధన్నపేట మండల అధ్యక్షుడు పత్రి భాను ప్రసాద్, ఉపాధ్యక్షులు బర్ల సతీష్, పర్వతగిరి మండల అధ్యక్షులు గొడుగు వినయ్,హన్మకొండ మండల అధ్యక్షులు డోలి సాగర్, యువజన నాయకులు అచ్యుత్,జక్కుల రాజు,హరీష్ తేజా,రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

## సర్వ మానవాళి క్రీస్తు ప్రేమను అనుసరించాలి

**-పాస్టర్ రెవ ఉమ్మడి ఆంధ్రయ్య**



**వర్ధన్నపేట ప్రతినిధి 24డిసెంబర్,తరంగాలు** సర్వ మానవాళి క్రీస్తు ప్రేమను అనుసరించి ఇతరుల పట్ల ప్రేమగా నడుచుకోవాలని వర్ధన్నపేట ఎన్ ఐ సి జి ఓ పాస్టర్ రెవరెండ్ ఇమ్మడి ఆంధ్రయ సూచించారు. మంగళవారం వర్ధన్నపేట పట్టణ కేంద్రంలోని ఎన్ఐసీజీవో చర్చిలో గాయల సజిత జ్ఞాపకార్థం వృద్ధులకు వితంతువులకు పాస్టర్ సునీత ఆంధ్రయ్య, సంఘ పెద్దలు,గాయల గ్రేసి,చెల్సీ చేతుల మీదుగా చీరలు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు దేవుడు చూపించిన ప్రేమ సమాధానం మార్గమును అనుసరించి తోటి వారికి సహాయం చేయాలని అన్నారు.నీకు వలె నీ పొరుగు వారినీ ప్రేమించాలని తెలిపారు.ప్రతి ఒక్కరూ బీదలకు,వృద్ధులకు తమకు తోచిన విధంగా సహాయ సహకారాలు అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో సంఘ పెద్దలు సిలువేరు ఆనంద్,కొండేటి వెంకన్న,కొండేటి కుమారస్వామి,గాయల సుమన్,మారముల్ల యాకోబు,కొండేటి మధు,తుమ్మల కుమారస్వామి,మోతిలాల్,సాంఘ సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.

# యేసుక్రీస్తు జీవితం ప్రేమను పంచుతుంది

## పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి




**తరంగాలు/సంగెం**
మండలంలోని కాట్రపల్లి గ్రామంలో సంగెం మండల పాస్టర్ ఫెలోషిప్, సినాయి పవర్ మినిస్ట్రీస్ చర్చిలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం క్రిస్టమస్ విందు వేడుకల కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పరకాల నియోజకవర్గ శాసన సభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి పాల్గొన్నారు. సందర్భంగా మాట్లాడుతూ ప్రపంచ మానవాళిని రక్షించడానికి మానవుని రూపంలో ఈ లోకానికి వచ్చినారు. ప్రేమ, శాంతి, సంతోషం, సమాధానం, అందరికీ అందించడం, తాను కులం, మతం తేడా లేకుండా అందరూ క్రిస్మస్ సంతోషంగా జరుపుకోవాలని అన్నారు, కేక్ కట్ చేసి ముందస్తుగా క్రిస్ మస్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.. ఈ కార్యక్రమంలో జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి టి రమేష్, తాహసిల్దార్ రాజకుమార్, ఎంపీడీవో రవీందర్, సూపర్డెంట్ బి విజయ్ పాల్ రెడ్డి, ఎస్సై నరేష్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సొల్లేటి మాధవరెడ్డి, మాజీ జెడ్పిటిసి వీరమ్మ, జనగాం రమేష్, కందగట్ల నరహరి, మెట్టుపల్లి రమేష్, సంధ్యారాణి, రాధిక, ఉమారాణి, సారంగపాణి, పాస్టర్ ఫెలోషిప్ ఫిలిప్ జాన్, ప్రశాంత్, సురేశ్, చంద్రశేఖర్, మండల పాస్టర్లు, మండల నాయకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో బ్లాంకెట్లు పంపిణీ

## -250 చర్చిలలోని నిరుపేదలకు క్రిస్మస్ కానుకగా అందజేత



**పర్వతగిరి,24డిసెంబర్,తరంగాలు :**
యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిరుపేదలకు బ్లాంకెట్లు పంపిణీ చేశారు.వరంగల్ జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు కేఆర్ దిలీప్ రాజ్ ఆదేశాల మేరకు మంగళవారం పర్వతగిరి మండలంలోని ఏనుగల్లు గ్రామంలోని చర్చిలో క్రైస్తవులకు యువజన కాంగ్రెస్ నాయకులు క్రిస్మస్ కానుకలను అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలోని సుమారు 250 చర్చిలలోని క్రైస్తవులకు జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు దిలీప్ రాజ్ క్రిస్మస్ కానుకగా బ్లాంకెట్లను పంపిణీ చేయడం జరుగుతుందన్నారు.చలి తీవ్రత ఎక్కువగా ఉన్నందున నిరుపేదలకు ఉలెన్ బ్లాంకెట్లను అందజేస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు కర్ర హరీష్ రెడ్డి,జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి గడ్డం వరుణ్, కట్కూరి రేవంత్,వర్ధన్నపేట నియోజకవర్గ అధ్యక్షులు ఆవుల పవన్ కళ్యాణ్,ఉపాధ్యక్షులు బొక్కల ప్రమోద్,బస్కే ప్రణయ్,హసన్ పర్తి మండల అధ్యక్షులు వీర సుధాకర్,ఐనవోలు మండల అధ్యక్షులు కత్తి సుధీర్,వర్ధన్నపేట మండల అధ్యక్షుడు పత్రి భాను ప్రసాద్,ఉపాధ్యక్షులు బర్ల సతీష్,పర్వతగిరి మండల అధ్యక్షులు గొడుగు వినయ్,హన్మకొండ మండల అధ్యక్షులు డోలి సాగర్, యువజన నాయకులు అచ్యుత్,జక్కుల రాజు, హరీష్ తేజా,రాహుల్,తదితరులు పాల్గొన్నారు.

# క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపిన కలెక్టర్ డా.సత్య శారదా



**వరంగల్ ప్రతినిధి,24 డిసెంబర్,తరంగాలు**
క్రిస్మస్ వేడుకలను పురస్కరించుకుని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా ప్రజలకు పండగ శుభాకాంక్షలు తెలిపారు.త్యాగం,ప్రేమ, కరుణ గొప్పతనాన్ని ఏసుక్రీస్తు తన బోధనలు ద్వారా విశ్వ మానవాళికి తెలియచేసారన్నారు.యేసు క్రీస్తు జన్మించిన శుభ సందర్భంగా అందరికీ శాంతి, సౌభాగ్యాలు చేకూరాలని ఆమె ఆకాంక్షించారు. క్రిస్మస్ వేడుక ప్రతి ఒక్కరి జీవితంలో సంతోషాన్ని నింపాలని, ఇంటింటా అనందకాంతులు వెల్లివిరియాలని,అన్ని రంగాల్లో జిల్లా మంరిత ప్రగతి సాధించాలని కలెక్టర్ ఆకాంక్షించారు.

# రౌడీ షీటర్ల పట్ల కఠినంగా వ్యవహారించాలి











## -వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా

**వరంగల్ ప్రతినిధి, 24డిసెంబర్, తరంగాలు**
ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తూ చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే రౌడీ షీటర్లపట్ల పోలీసులు కఠినంగా వ్యవహారించాలని వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా తెలిపారు. వార్షిక తనిఖీల్లో భాగంగా మంగళవారం మిల్స్ కాలనీ పోలీస్ స్టేషన్ ను వరంగల్ పోలీస్ కమిషనర్ తనిఖీ చేశారు. మంగళవారం ఉదయం పోలీస్ స్టేషన్ కు చేరుకున్న పోలీస్ కమిషనర్ కు పోలీస్ అధికారులు మొక్కలను అందజేసి స్వాగతం పలకగా సాయుధ పోలీసులు గౌరవ వందనం చేశారు.ముందుగా పోలీస్ కమిషనర్ స్టేషన్ పరిసరాలను పరిశీలించిన అనంతరం సిబ్బందికి పోలీస్ శాఖ మంజూరుచేసిన కిట్ ఆర్టికల్స్ ను పోలీస్ కమిషనర్ తనిఖీ చేశారు.ఈ తనిఖీల్లో భాగంగా పోలీస్ కమిషనర్ స్టేషన్ రిసెప్షన్ సిబ్బంది పనితీరును పరిశీలించడంతో పాటు వచ్చిన ఫిర్యాదులపై ఎలాంటి చర్యలు తీసుకోవడం జరిగిందని పోలీస్ కమిషనర్ అధికారులను అడిగి తెలుసుకున్నారు.అలాగే పెండింగి కేసులు,నిందితుల అరెస్ట్,రౌడీ షీటర్ల ట్రిపుల్ సి పిర్యాదులపై తీసుకుంటున్న చర్యలు, అలాగే కోర్ట్ లో పెండింగ్ లో వున్న కేసులు, వాటికి సంబందించిన దర్యాప్తు వివరాలను పోలీస్ కమిషనర్ స్టేషన్ ఇన్స్ స్పెక్టరును అడిగి తెలుసుకున్నారు. అలాగే స్టేషన్ లో నిర్వహిస్తున్న పలురకాల రికార్డులను పోలీస్ కమిషనర్ పరిశీంచారు. అనంతరం పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ శాంతి భద్రత నియంత్రణ కై పోలీస్ స్టేషన్ పరిధిలో నిరంతరం పెట్రోలింగ్ నిర్వహించాలని,ప్రజల భద్రత మనందరి బాధ్యతని, ప్రధానంగా పోలీస్ స్టేషన్ పరిధిలోని రౌడీ షీటర్లపై నిఘా పెట్టాలని,ముఖ్యంగా పోలీస్ స్టేషన్ కు అధికారులు, సిబ్బంది మర్యాదపూర్వకంగా ప్రవర్తించాలని, సమస్యతో పోలీస్ స్టేషన్ కు వచ్చే ఫిర్యాదుదారులకు సమస్య పరిష్కారం అవుతుందనే నమ్మకాన్ని వారిలో కలిగించాలి. ఫిర్యాదు వచ్చి వెంటనే స్పందించాలని, ప్రజలకు పోలీసులపై వున్న నమ్మకానికి తగ్గాటుగానే పోలీసులు. నిజాయితీ తో పనిచేయాలని పోలీస్ కమిషనర్ తెలిపారు. చివరగా పోలీస్ కమిషనర్ చేతులమీదుగా పోలీస్ స్టేషన్ ఆవరణలో మొక్కను నాటారు.ఈ తనిఖీల్లో ఈస్ట్ జోన్ డీసీపీ రవీందర్, ఏసీపీ నందిరాం నాయక్, ఇన్స్ స్పెక్టర్ వెంటరత్నం, ఎస్.ఐలు సురేష్, రవీందర్, శ్రీకాంత్ తోపాటు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత ప్రమాణాలు పాటించాలి





## -జిల్లా ఐపీఎస్ శరత్ చంద్ర పవార్



**నల్గొండ ఆర్సీ,24డిసెంబర్, తరంగాలు :**
ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత ప్రమాణాలు పాటించాలని జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ అన్నారు. మంగళవారం నల్లగొండ సబ్ డివిజన్ పరిధిలోని ట్రాఫిక్ పోలీసు స్టేషన్ మరియు చిట్యాల పోలీస్ స్టేషన్ నుజిల్లా ఐపీఎస్ శరత్ చంద్ర పవార్ ఆకస్మిక తనిఖీ చేశారు.ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ లో సిబ్బంది పని తీరు,పోలీసు స్టేషన్ పరిధిలోని స్థితిగతులు గురించి ఎస్ఐలను అడిగి తెలుసుకుని రిసెప్షన్ మేనేజ్మెంట్,స్టేషన్ రైటర్, లాక్ అప్, యస్.హెచ్.ఓ రూమ్ తదితర ప్రదేశాలను పరిశీలించి పలు రికార్డులను పరిశీలించారు. అనంతరం జిల్లా ఐపీఎస్ శరత్ చంద్ర పవార్ మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ఉంటూ సంవర్ధవంతమైన సేవలు అందజేస్తు సత్వర న్యాయం చేసేలా కృషి చేయాలని అన్నారు. కమ్యునిటీ పోలిసింగ్ ద్వారా గ్రామాలలో సిసిటీవి లు ప్రాముఖ్యత అవగాహన కల్పిస్తూ ఏర్పాటుకు కృషి చేయాలని అన్నారు. సైబర్ క్రైమ్, డయల్ 100 వాటి వినియోగంపై విద్యార్థులు, ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. హైవే వెంట ప్రమాదాలు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని అన్నారు.ప్రతీ రోజు డ్రంక్ అండ్ డ్రైవ్ లు నిర్వహించాలని అన్నారు.జిల్లాలో దొంగతనాలు జరగకుండా పగలు,రాత్రి సమయాల్లో పెట్రోలింగ్ లు చేస్తూ ముందస్తు నివారణ చర్యలు చేపట్టాలని పాత నేరస్థుల కదలికలపై నిఘా పెడుతూ విజిబుల్ పోలీసింగ్, పెట్రోలింగ్ ముమ్మరం చేయాలని, బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. అసాంఘిక కార్యకలాపాలు గంజాయి, జూదం,అక్రమ ఇసుక పి.డి.యస్ రవాణా లాంటి వాటిపై ప్రత్యేక దృష్టి సారించి పటిష్టమైన చర్యలు తీసుకోని నియంత్రించాలని అన్నారు. ప్రతి ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని, వారి ఫిర్యాదులను స్వీకరించి జవాబుదారీగా ఉంటూ బాధితులకు సత్వర న్యాయం జరిగే విధంగా పని చేయాలని తెలియజేశారు.నల్లగొండ జిల్లాలో ప్రజలకు ట్రాఫిక్ నియంత్రణ ప్రమాదాల నివారణకు ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక ఏర్పాటు చేయడం జరిగిందనీ అన్నారు.ట్రాఫిక్ నియంత్రణ కొరకు నూతనంగా వచ్చిన వారిలో 22 మంది సిబ్బంది వీరిలో 5 గురు మహిళా సిబ్బందిని ప్రత్యేకంగా కేటాయించడం జరిగిందనీ అన్నారు. వీరు పట్టణంలోని ప్రధాన కూడలిలో ప్రజలకు, వాహనదారులకు ఎలాంటి ట్రాఫిక్ ఇబ్బందులు కలగకుండా విదులు నిర్వహించనున్నారనీ తెలిపారు.సోమవారం దురదృష్టవశాత్తూ పట్టణంలోని హెవి వెహికిల్ క్రింద పడి ప్రమాదానికి గురై ఒక బాలుడు మరణించాడని,ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా పట్టణంలోకి హేవి వెహికిల్స్ రాకుండా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. జిల్లా ప్రజలు కూడా పోలీస్ వారి సూచనలు పాటిస్తూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, రోడ్డు భద్రత ప్రమాణాలను పాటించడం ద్వారా జరిగేటువంటి రోడ్ యాక్సిడెంట్లను నివారించవచ్చని తెలియజేశారు. అదేవిధంగా వాహనదారులు కచ్చితంగా వాహనానికి సంబంధించిన కాగితాలతో పాటు డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని తెలియజేశారు. వాహనాలు అతివేగంగా, రాంగ్ రూట్లో వాహనాన్ని నడిపి ప్రమాదాన్ని కొని తెచ్చుకోకూడదని తెలియజేశారు. వాహనాలు నడిపేటప్పుడు ట్రాఫిక్ రూల్స్ ను తప్పకుండా పాటించాలని మరియు హెల్మెట్ ను ధరించాలని తెలియజేశారు. ప్రతిరోజు వెహికల్ చెకింగ్ లో భాగంగా డ్రంక్ అండ్ డ్రైవ్ , రాంగ్ రూట్ డ్రైవింగ్ వంటి వాటిని గుర్తించి వారికి ఫైన్ విధించడం జరుగుతుందని రోడ్డుపైన వాహనాలను పార్కింగ్ చేయకుండా నిర్దేశించిన ప్రదేశంలో పార్కింగ్ చేయడం ద్వారా ట్రాఫిక్కు అంతరాయం ఉండదని తెలిపారు. మైనర్లకు వాహనాలు ఇవ్వకూడదని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్పి వెంట నల్లగొండ డి.యస్.పి శివ రాం రెడ్డి,చిట్యాల సి.ఐ నాగరాజు, ట్రాఫిక్ సీఐ రాజు, చిట్యాల యస్.ఐ ధర్మా మరియు పోలీస్ స్టేషన్ సిబ్బంది ఉన్నారు.

# ఆన్ లైన్ వినియోగదారుల సమస్యలకు సత్వర పరిష్కారం

**-అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి**




**వరంగల్ ప్రతినిధి ,24 డిసెంబర్,తరంగాలు :** పెరుగుతున్న అవసరాలు అందుబాటులోకి వచ్చిన ఆధునిక టెక్నాలజీ ద్వారా ఆన్లైన్లోనే వినియోగదారుల సమస్యలకు సత్వర పరిష్కారం లభిస్తుందని వరంగల్ అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి అన్నారు. జాతీయ వినియోగదారుల దినోత్సవం పురస్కరించుకొని మంగళవారం వరంగల్ కలెక్టర్ కాన్ఫరెన్స్ హాల్ లో జరిగిన వినియోగదారుల సదస్సుకు ఆమె ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. డీఎస్ఓ కిష్టయ్య ఆధ్వర్యంలో జరిగిన సదస్సులో సివిల్ సప్లైస్ డిఎం సంధ్యారాణి, డిసిఐసి అధ్యక్షులు గిరగాని సుదర్శన్ గౌడ్ , కన్స్యూమర్ కౌన్సిల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బూరుగుపల్లి శ్రవణ్ కుమార్, డీఈవో మామిడి జ్ఞానేశ్వర్, క్యాట్కో ఉపాధ్యక్షులు ప్రొఫెసర్ రతన్ సింగ్ ఠాగూర్ , సిటీ కన్స్యూమర్స్ కౌన్సిల్ అధ్యక్షుడు శ్రీనివాస్, సొసైటీ అధ్యక్షులు దామోదర్ లు ప్రసంగించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ వినియోగదారుల సమస్యల పరిష్కారానికి జిల్లా యంత్రాంగం ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తుందని అన్నారు. డిజిటల్ విధానము మరియు వర్చువల్ విచారణల ద్వారా వినియోగదారుల న్యాయపాలన అనే అంశంపై అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి మాట్లాడుతూ వివిధ స్థాయిలలో నష్టపోయిన, మోసపోయిన వినియోగదారులు సంబంధిత ఆధారాలతో డిజిటల్ విధానంలో ఫిర్యాదులు చేయవచ్చన్నారు. ఫిర్యాదులపై వర్చువల్ విధానంలో విచారణ జరిపి సత్వర న్యాయ పరిష్కారం పొందవచ్చు అన్నారు. వినియోదారుల రక్షణ చట్టంలో అనేక మార్పులు జరిగాయని, అయినప్పటికీ అవగాహన లేకపోవడంతో వినియోగదారులు నష్టపోతూనే ఉన్నారన్నారు. జిల్లాలో వివిధ ప్రాంతాల్లో వినియోగదారులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను కన్స్యూమర్స్ ఫోరం ప్రతినిధులు తమ దృష్టికి తీసుకువచ్చారని, వీటిపై జిల్లా కలెక్టర్ తో మాట్లాడి కార్యాచరణ రూపొందిస్తామన్నారు. మహిళా పొదుపు సంఘాలకు పాఠశాలలు కళాశాల స్థాయిలో విద్యార్థులకు కన్స్యూమర్ క్లబ్స్ ఏర్పాటు చేయాలని వచ్చిన విజ్ఞప్తిపై సానుకూలంగా స్పందించారు. పెట్రోల్ బంకులు ,మెడికల్ స్టోర్స్ తదితర సమస్యలపై సంబంధిత యంత్రాంగానికి తగు సూచనలు ఇచ్చి పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. జిల్లా విద్యాశాఖ అధికారి జ్ఞానేశ్వర్ మాట్లాడుతూ పాఠశాల స్థాయిలో వినియోగ విద్య పై విద్యార్థులకు అవగాహన కల్పించేందుకు కృషి చేస్తామన్నారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు కొన్ని ప్రాంతాల్లో సదస్సులు పోటీలు నిర్వహిస్తామన్నారు. డీఎస్ఓ కిష్టయ్య మాట్లాడుతూ సివిల్ సప్లైస్ విభాగంలో కన్స్యూమర్స్ సమస్యల పరిష్కారానికి వివిధ స్థాయిల అధికారులతో సమావేశం నిర్వహించి పరిష్కరిస్తామన్నారు. జిల్లా వినియోగదారుల సమాచార కేంద్రం డిసిఐసి అధ్యక్షులు గిరగాని సుదర్శన్ గౌడ్, కన్స్యూమర్ కౌన్సిల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బూరుగుపల్లి శ్రవణ్ కుమార్, వినియోగదారుల సంఘాల ప్రతినిధులు నాగేల్లి సారంగం, బెజ్జంకి ప్రభాకర్,ఎం.సంపత్, లక్ష్మయ్య, వెంకన్న, విద్యుత్,రెవెన్యూ, సివిల్ సప్లై డిపార్ట్మెంట్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అప్పుడు ధరణి-ఇప్పుడు భూ భారతి-సమస్యలు అవే!

**-కొండు బానేష్,తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం కార్యదర్శి,మంచిర్యాల జిల్లా**

**మంచిర్యాల ప్రతినిధి డిసెంబర్ 24 (తరంగాలు)** ప్రభుత్వానికి రెవిన్యూ సమస్యలు అతి పెద్ద సమస్యగా ఉన్నాయి,భూముల రికార్డులు సరిగ్గా లేకపోవడం,అధికారం ఉంది కదా అని అడ్డగోలుగా అక్రమాలకు పాల్పడటం వంటి కారణాల వల్ల ఈ సమస్యలు అంతకంతకూ పెరిగిపోతూనే ఉన్నాయి,అధికారం లోకి వచ్చే ప్రతి ప్రభుత్వం అసలు సమస్యను పరిష్కరిస్తామని,భూ వివాదాలు లేకుండా చేస్తామని ప్రకటనలు చేస్తూ కొత్తకొత్త విధానాలను పరిచయం చేస్తూ ఉంటాయి,కానీ అవి మరికొన్ని సమస్యలకు కారణం అవుతూ,ప్రజల ఆగ్రహానికి గురవుతున్నాయి,అసలు సమస్యలే లేకుండా చేస్తానని కేసీఆర్ ప్రభుత్వం ధరణి ని తీసుకు వచ్చింది,ఆ ధరణి వల్ల సమస్యలు పోక పొగా రెట్టింపు అయ్యాయి,వాటి బారిన పడి తన భూమి పోయిందని చాలా మంది అత్మ హత్యలు చేసుకున్నారు,ప్రభుత్వ భూమి చాలా వరకూ అన్యాక్రాంతమయిందన్న ఆరోపణలు వచ్చాయి,అందుకే ధరణిని రద్దు చేస్తామని కాంగ్రెస్ ప్రకటించింది,ఈ హామీకి గ్రామీణ ప్రాంతాల్లో పెద్ద ఎత్తున ఆదరణ లభించిందని ఫలితాలను బట్టి స్పష్టమయింది,అందుకే కాంగ్రెస్ ప్రభుత్వం ధరణిని రద్దు చేసి భూభారతి అనే విదానాన్ని అమలులోకి తెస్తామని బిల్లును ప్రతిపాదించింది,ఇప్పుడు కూడా ప్రభుత్వం అసలు భూ సమస్యలు లేని తెలంగాణను చూడటానికే ఈ బిల్లు తెచ్చామని చెబుతోంది,అనేక రాష్ట్రాల్లో పరిశీలనలు చేశామని,ప్రజలకు మేలు చేసే బిల్లును తెచ్చామని అంటున్నారు, ధరణిలో సమస్యలకు కారణం అయిన వాటిని గుర్తించి వీటిలో పరిష్కారాలను కనుగొన్నామని అంటున్నారు,అయితే ఈ బిల్లు విషయంలోనూ కాంగ్రెస్ అనేక విమర్శలు ఎదుర్కొంటోంది.అందులో సందేహం లేదు అయితే పారదర్శకత కు పెద్దపీట వేస్తున్నామని చెబుతున్నారు,ప్రభుత్వాలు చట్టాల్లో ఏం చేర్చినా అమలు పక్కాగా ఉంటేనే ప్రయోజనం ఉంటుంది,భువ్యవహారా ల్లో అవినీతి ఎంత ఉంటుందో చెప్పాల్సిన పనిలేదు,దాన్ని అరికట్టేలా చర్యలు ఉంటే వంద శాతం కాక పోయిన కనీసం యాభై శాతం సమస్యలను తగ్గించగలిగినా ప్రజల నుంచి సపోర్టు వస్తుంది,కానీ వారి అస్తులకే రక్షణ లేని పరిస్థితి వస్తే మాత్రం మొదటికే మోసం వస్తుంది.

# మున్సిపల్ కార్మికులకు ప్రభుత్వం కనీస వేతనం 26 వేలు అమలు చేయాలి

**-అధ్యక్షులు వేల్పుల సారంగపాణి,ప్రధాన కార్యదర్శి ధర్మరాజు**




**హన్మకొండ ప్రతినిధి డిసెంబర్ 24 (తరంగాలు)** గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ లో పనిచేస్తున్న ఉద్యోగ కార్మికులకు కనీస వేతనాలు పెంపు,కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని,ఇతర సమస్యలు పరిష్కరించడం కోసం హనుమకొండలోని బాలసముద్రంలో గల ఏఐటియుసి జిల్లా కార్యాలయంలో మంగళవారం రోజున వేల్పుల సారంగపాణి అధ్యక్షతన తెలంగాణ రాష్ట్ర స్టాఫ్ అండ్ ఔట్సోర్సింగ్ వర్కర్స్ యూనియన్(ఏఐటీయుసి, అనుబంధం) హనుమకొండ జిల్లా సమితి అత్యవసర కార్యవర్గ సమావేశం జరిగినది. ఈ సమావేశాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ మున్సిపల్ స్టాఫ్ అండ్ అవుట్సోర్సింగ్ వర్కర్స్ యూనియన్, అధ్యక్షులు,ప్రధాన కార్యదర్శి వేల్పుల సారంగపాణి, ఏల్పుల ధర్మరాజు మాట్లాడుతూ గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పనిచేస్తున్న పారిశుధ్య, ఔట్ సోర్సింగ్ కార్మికులు శ్రమ దోపిడీకి గురవుతున్నారు అని వీరికి కనీస వేతనం నెలకు 26వేల రూపాయల అమలు చేయాలనీ వేతనం నేరుగా రాష్ట్ర ప్రభుత్వం వీరి ఖాతాల్లో జమ చేయాలనీ, ప్రమాద భీమా 5 లక్షలు, మరణ మట్టి ఖర్చులు 30 వేల రూపాయలు, మరణించిన (లేదా) ఉద్యోగ విరమణ పొందిన వారి కుటుంబానికి ఎలాంటి ఆంక్షలు లేకుండా 30 రోజుల్లో పని కల్పించాలి ,అదేవిధంగా మున్సిపల్ డ్రైవర్లు స్వచ్ఛభారత్ ఆటోల కార్మికుల సమస్యలను కూడా వెంటనే పరిష్కరించాలని అనేకసార్లు కమిషనర్ దృష్టికి కార్మిక సమస్యలు తీసుకపోయినప్పటికీ ఈరోజు కూడా సమస్యలు పరిష్కరించడంలో విఫలమవుతున్నారని ఉద్యోగంలో పనిచేస్తూ అనారోగ్యంతో గురై మరణించిన కార్మికుల కుటుంబాల సభ్యులకు వెంటనే ఉద్యోగం కల్పించాలని ప్రైవేట్ జవాన్లను పారిశుద్ధ కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ కార్యదర్శి బొక్క ఏలియా, యాదమ్మ,కోశాధికారి ఏ.ఎల్లస్వామి, ఉపాధ్యక్షులు ఎస్కే షమీం,కార్యదర్శి నాగుల శ్రీకాంత్, మున్నంగి రఘు, కుమార్, రాజేందర్,కే.లక్ష్మి,దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి పర్యటన విజయవంతం చేయాలి

**-ఏడుపాయాలలో ముఖ్య మంత్రి పర్యటన ఏర్పాట్లలో జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ .**



**మెదక్ జిల్లా,డిసెంబర్ 24 (తరంగాలు)** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటన విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. మంగళవారం ఏడుపాయల్లో ముఖ్యమంత్రి పర్యట ఏర్పాట్లను పరిశీలిస్తూ ఏలాంటి లోటుపాటు లేకుండా ఏర్పాట్లు చేయాలన్నారు. ట్రాఫిక్ నియంత్రణ చేసి బార్కెడ్లు ఏర్పాటు చేయాలన్నారు. హెలిపాడ్ దిగే ప్రదేశాన్ని పరిశీలించారు. ఏడుపాయలను పరిశుభ్రంగా ఉంచాలని తెలిపారు. ముఖ్యమంత్రి ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 12:40 గంటలవరకు మెదక్ పర్యటన ఉందన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేష్, అధికారుల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రైతుల పంటలను దోచుకునేందుకే నూతన వ్యవసాయ మార్కెటింగ్ విధానం

**-రైతుల మద్దతుధర రైతాంగా హక్కులకై జరిగే ఉద్యమాలపై నిర్బంధాన్ని ఆపాలి**

**-ఏఐకేఎఫ్ మండల కమిటీ ఆధ్వర్యంలో నిరసన**



**తరంగాలు/సంగెం** రైతుల పండించిన పంటలకు కనీస మద్దతు ధర చట్టం చేయకుండా కేంద్ర మోడీ ప్రభుత్వం కార్పోనేట్ శక్తులు దోచుకునేందుకు వీలుగా కేంద్ర నూతన వ్యవసాయ మార్కెటింగ్ విధానాన్ని తీసుకువచ్చిందని ఇది దేశ వ్యవసాయానికి వాస్తవ సాగుదారులకు ప్రజలకు ఎంతో హానికరమని అఖిలాభారత కిసాన్ ఫెడరేషన్ ఏఐకేఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎండి ఇస్మాయిల్ అన్నారు. మంగళవారం సంయుక్త కిసాన్ మోర్చా పిలుపుమేరకు ఏఐకేఎఫ్ మండల కమిటీ ఆధ్వర్యంలో సంగెం మండలంలోని కుంట పల్లి గ్రామంలో నల్ల చట్టాలను రద్దు చేయాలని నూతన వ్యవసాయ మార్కెట్ విధానాన్ని రద్దు చేయాలని రైతులపై పెట్టిన కేసులను వెంటనే ఎత్తివేయాలని రైతు సంఘం నాయకులతో కేంద్ర ప్రభుత్వం చర్చలు జరపాలని నినాదాలు ద్వారా నిరసన తెలుపడం జరిగింది ఈ కార్యక్రమంలో ఇస్మాయిల్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం నల్ల చట్టాలు రద్దు చేస్తామని రైతులు ఉద్యమాలు చేస్తున్న క్రమంలో హామీలు ఇవ్వడం జరిగింది కానీ మోడీ ప్రభుత్వం నల్ల చట్టాలను రద్దు చేసినట్లు నటించి నూతన వ్యవసాయ విధానాన్ని తీసుకువస్తూ అందులో నల్ల చట్టాలు మళ్ళీ మొదలు చేస్తూ వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్లకు విధానానికి పోనుకుంటున్నది ఓ రైతు సోదరులారా అది తొందరలో మేల్కొండి ఈ నల్ల చట్టాలకు వ్యతిరేకంగా నూతన మార్కెట్ విధానం పై ఉద్యమాలు చేయడానికి ముందుకు రండి రాబోయే రోజులలో రైతుల యొక్క పంటలు పండించుకోవడానికి అమ్ముకోవడానికి ఎలాంటి వీలు లేకుండా చట్టాలు కేంద్ర ప్రభుత్వం తీసుకొస్తున్నది వ్యవసాయాన్ని బడా పెట్టుబడిదారులకు కట్టబెడుతున్నది రైతులంతా కలిసి ఉద్యమాలు చేయకపోతే ఈ నల్ల చట్టాలు వెనుకూర్ స ఉండవు వెంటనే రైతులంతా ఉద్యమాలకు పూనుకోవాలని కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఉద్యమాలు చేయాలని రైతుల హక్కులకై పోరాడాలని పిలుపునివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో గోని రామ్ చందర్, రైతు శ్రీనివాస్, జక్క అశోక్, జొక్క మల్లయ్య, రాగి రవి, రేణుక అక్క, సోమిరెడ్డి రవి లచ్చన్న వెంకటయ్య రైతులు తదితరులు పాల్గొన్నారు.

# డబుల్ బెడ్ రూం ఇళ్ల పనులను త్వరితగతిన పూర్తి చేయాలి

**-ఎమ్మెల్యే కెపి.వివేకానంద్**



**కుత్బుల్లాపూర్, డిసెంబర్ 24 (తరంగాలు)** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పెట్ బషీరాబాద్ లోని క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే కెపి.వివేకానందన్ హౌసింగ్ బోర్డ్, విద్యుత్ శాఖ, జిహెచ్ఎంసి తో పాటు పలు విభాగాల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఎమ్మెల్యే మాట్లాడుతూ, "డబుల్ బెడ్ రూం ఇళ్ల లబ్ధిదారులకు త్రాగునీటి వసతి, విద్యుత్ సదుపాయం, రోడ్లతోపాటు ఇతర మౌలిక వసతుల పనులను వెంటనే పూర్తి చేయాలి," అని అధికారులను ఆదేశించారు. "ఇప్పటికే బస్సు సౌకర్యాన్ని ఏర్పాటు చేశాం, రానున్న రోజుల్లో రవాణా సౌకర్యం ఇంకా మెరుగుపరుస్తాం," అని అన్నారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు జక్కుల కృష్ణ యాదవ్, జక్కుల విజయ శ్రీనివాస్, గోపాల్ రెడ్డి, పాక్స్ డైరెక్టర్ ఎల్లకంటి శ్రీను, నల్తూరి కృష్ణ, మేడ్చల్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ రవీందర్ యాదవ్, హౌసింగ్ బోర్డ్ ఇంజనీరింగ్ ఈఈ పీవీ. రవీందర్, డిఈలు మారుతి, నరసయ్య, విద్యుత్ శాఖ డిఈఈ సత్తెమ్మ, ఏఈ సిహెచ్. రమేష్, జిహెచ్ఎంసి ఈఈ లక్ష్మీ గణేష్, డిఈ పాపమ్మ, దుండిగల్ ఏఈ సురేందర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# మానవత్వం చాటిన శ్రీశ్రీ విశ్వబ్రాహ్మణ సంఘం

### -అనారోగ్యంతో బాధపడుతున్న విశ్వకర్మ బిడ్డకు సంఘం సభ్యుల చేయూత



**మహేశ్వరం నియోజకవర్గం డిసెంబర్ 24 (తరంగాలు)**
నాగర్ కర్నూల్ జిల్లా పదరా మండలం ఓంకేశ్వరం గ్రామానికి చెందిన ఉప్పునుంతల వెంకటేశ్వర్లు ఆరోగ్యపరిస్థితి క్షీణించడంతో, కుటుంబ సభ్యులు ఉస్మానియా ఆసుపత్రిలో చేర్పించగా ఆయన రెండు కిడ్నీలు పాడయ్యాయని డాక్టర్లు తెలిపారు. ఆయనకు భార్య, ఒక కూతురు ఇద్దరు కుమారులు ఉన్నారు. ఈ సమాచారం శ్రీశ్రీ విశ్వబ్రాహ్మణ సంఘం ప్రధాన కార్యదర్శి బండి కట్ల వెంకటేశ్ చారి దృష్టికి రావడంతో వెంటనే ఆయన సంఘం అధ్యక్షుడు నారోజు కుమారస్వామి చారి దృష్టికి తీసుకురాగా ఆయన వెంటనే సంఘం యొక్క సభ్యుల సహకారంతో ఉప్పునుంతల వెంకటేశ్వర్లు కుటుంబానికి ఆర్థిక సహాయం అందించాలని నిర్ణయించి, మంగళవారం సంఘం కార్యాలయంలో ఆర్థిక సహాయం నగదు రూపంలో అందించారు మరియు వారికి నిత్యావసర సరుకులు కూడా అందిస్తామని హామి ఇచ్చారు, అలాగే ఇతర దాతల సహాయంతో వారికి మెరుగైన వైద్యసేవలు అందించేందుకు కృషి చేస్తున్నామని ఆయన ప్రకటించారు. అలాగే మాజీ ఎంఎల్ఏ, మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కిచన్నగారి లక్ష్మారెడ్డిని మరియు శాసన మండలి ప్రతిపక్ష నాయకుడు సిరికొండ మధుసూధన చారిని కలిసి ప్రభుత్వం ద్వారా సహాయం అందించేందుకు ప్రయత్నిస్తామని నారోజు కుమారస్వామి చారి తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు నారోజు కుమారస్వామి చారి, ప్రధాన కార్యదర్శి బండికట్ల వెంకట చారి, కోశాధికారి బండోజు రవి చారి, సంఘం సభ్యులు దత్తశ్రీ భారత్, కమ్మరి లింగమ చారి, వారణాసి గురు వీరబ్రహ్మం, శ్రీమన్నారాయణ చారి, బండోజు స్వామి చారి, కలకొండ శ్రీనివాస్ చారి, నారొజు బ్రహ్మచారి, ఎస్.సురేందర్, పంజుల వెంకటేశ్ గౌడ్, కురెళ్ళ శేఖర్ చారి, ఆదిమూలం రాజు చారి, ఎం. చంద్రశేఖర్ చారి, కే. రమేష్ చారి, బొద్దుపల్లి వీరాచారి, అశోక్ చారి, తదితరులు పాల్గొన్నారు.

## నిండు పార్లమెంటరీ సమక్షంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ని అవమానించడం చాలా బాధాకరం

### -కూన శ్రీశైలం గౌడ




**మేడ్చల్ జిల్లా డిసెంబర్ 24 (తరంగాలు)**
తూంకుంట మందాయపల్లి అంబేద్కర్ చౌరస్తా వద్ద అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసిన అనంతరం కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ పార్లమెంటరీ సమావేశాలలో కేంద్ర హెూం శాఖ మంత్రివర్యులు అమిత్ షా భారత రాజ్యాంగ రూపకర్త అంబేద్కర్ ని అవమానించిన విధానాన్ని తీవ్రంగా ఖండించడం జరిగింది. అనంతరం మేడ్చల్ మల్కాజిగిరి కలెక్టర్ ని కలిసి వినతి పత్రం అందజేస్తూ కేంద్ర మంత్రివర్యులు అమిత్ షా పై తగిన చర్యలు తీసుకోవాలని కూన శ్రీశైలం గౌడ్ కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు హరివర్ధన్ రెడ్డి, ఇంచార్జ్ జంగయ్య యాదవ్, పరమేశ్వర్ రెడ్డి, భూపతి రెడ్డి, చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, యువజన నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కుత్బుల్లాపూర్ అభివృద్ధి ప్రదాత ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ కి పలు ఆహ్వానాల, వినతులు....



**కుత్బుల్లాపూర్ డిసెంబర్ 24 (తరంగాలు)**
పేట్ బషీరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం వద్ద నియోజకవర్గానికి చెందిన పలువురు ప్రజాప్రతినిధులు, ప్రజలు, నాయకులు, అభిమానులు, కార్యకర్తలు, సంక్షేమ సంఘాల సభ్యులు ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ ని కలిసి పలు ఆహ్వాన పత్రికలు, వినతి పత్రాలు అందజేయగా సానుకూలంగా స్పందించారు.

# రాష్ట్ర ముఖ్య మంత్రి పర్యటన సందర్భంగా బందోబస్త్ ఏర్పాట్లను పరిశీలించిన మల్టీ జోన్ ఐజి

**మెదక్ జిల్లా,డిసెంబర్ 24 (తరంగాలు)**
మెదక్ జిల్లా ఎడపాయల మరియు ప్రపంచ ప్రసిద్ధి సి.ఎస్.ఐ. చర్చ్ అభివృద్ధి కార్యక్రమాలలో భాగంగా విచ్చేస్తున్న రాష్ట్ర ముఖ్య మంత్రివర్యులు రేవంత్ రెడ్డి పర్యటన సందర్భంగా మల్టీ జోన్ ఐజి శ్రీ.చంద్ర శేఖర్ రెడ్డి ఐపీఎస్ పరిశీలించి రాష్ట్ర ముఖ్య మంత్రివర్యులు రేవంత్ రెడ్డి పర్యటన కోసం తీసుకోవాల్సిన పటిష్ట బందోబస్త్ చర్యలపై పోలీస్ అధికారులకు,సిబ్బందికి పలు సూచనలు చేయడం జరిగినది. ఈ సందర్భంగా జిల్లా ఎస్.పి మాట్లాడుతూ... 25వ తేదీన మెదక్ జిల్లా ఎడపాయల మరియు ప్రపంచ ప్రసిద్ధి సి.ఎస్.ఐ. చర్చ్ అభివృద్ధి కార్యక్రమాలలో భాగంగా విచ్చేస్తున్న రాష్ట్ర ముఖ్య మంత్రివర్యులు శ్రీ.ఎ. రేవంత్ రెడ్డి పర్యటన సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అన్నీ జాగ్రత్త చర్యలు తీసుకున్నామని అదేవిదంగా వాహనాల పార్కింగ్ గురించి,ట్రాఫిక్ నియంత్రణ గురించి పటిష్టమైన భద్రత చర్యలు చేపట్టినట్లు తెలిపారు. రాష్ట్ర ముఖ్య మంత్రివర్యులు ఎ. రేవంత్ రెడ్డి మొదటగా ఎడపాయల వన దుర్గా అమ్మవారిని దర్శించుకుని అక్కడ చేపట్టబోయే అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన



చేసి అక్కడి నుండి ఆసియా ఖండం లోనే అతి పెద్దదైన క్రైస్తవ దేవాలయానికి విచ్చేసి అక్కడ ప్రత్యేక ప్రార్థనలు చేసిన అనంతరం అక్కడ చేపట్టబోయే అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేసి అక్కడి నుండి జిల్లా పోలీస్ ప్రదాన కార్యాలయానికి వచ్చి హైదరాబాద్ కి వెళ్లనున్న నేపద్యంలో ఎలాంటి అవా%శీ%చనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ సిబ్బందిని సెక్టార్ లుగా ఏర్పాటు చేసి జిల్లా ఎస్.పి. పర్యవేక్షణలో దాదాపు 1000 మందితో పటిష్టమైన బందోబస్తు విధులు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ బందోబస్త్ ను కమాండ్ కంట్రోల్ సి.సి. కెమెరాల ద్వారా నిఘా ఏర్పాటు చేశామన్నారు. జాతరకు వచ్చే భక్తులు తమ యొక్క వాహనాలను ఎక్కడపడితే పార్కింగ్ చేయకుండా పార్కింగ్ కోసం కేటాయించిన స్థలాల్లోనే తమ వాహనాలను నిలుపుకోవాలని తెలిపినారు. తమ వెంట తీసుకోని వచ్చే వస్తువులను జాగ్రత్తగా ఉంచుకోవాలని, అపరిచితులను నమ్మి తమ యొక్క వస్తువులను ఇవ్వరాదని అన్నారు. జాతరలో ఎవరైనా చిన్న పిల్లలు తప్పిపోయినట్లయితే చర్చ్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన పోలిస్ కంట్రోల్ రూమ్ లో వారి వివరాలు తెలిపాలని, అనుమానితంగా వుండే వస్తువులు, వ్యక్తులు పరిసర ప్రాంతాల్లో కనిపిస్తే వెంటనే పోలిస్ కంట్రోల్ రూమ్ లో తెలపాలని అన్నారు. జాతర,భద్రతలో భాగంగా బి.డి.టీం, డాగ్ స్వాడ్ లను ఏర్పాటు చేయడం జరిగినదని, భద్రత విషయంలో ఎలాంటి రాజీపడకుండా కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేశామని, భద్రత విషయంలో ప్రజలు పోలిసు వారికి సహకరించాలని కోరారు. క్రిస్మస్ వేడుకలకు చర్చి సందర్శించే భక్తులు సుఖ సంతోషాలతో పండుగను జరుపుకోవాలని, సామాజిక దూరం పాటించాలని, జిల్లా ప్రజలకు ఎస్.పి. క్రిస్మస్ పండుగ శుభాకాంక్షలు తెలిపినారు. ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా మరియు నిజామాబాద్, కామారెడ్డి,సిద్దిపేట కరీంనగర్, రామగుండం, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, నిర్మల్ జిల్లాల సిబ్బంది ఉన్నారు.

# కెపిహెచ్బి కల్చర్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో శేరి సతీష్ రెడ్డి రాజేష్ గౌడ్ ఆధ్వర్యంలో 15వ సెమీ క్రిస్మస్ సంబరాలు



**కూకట్ పల్లి డిసెంబర్ 24 (తరంగాలు)**
భవిష్యత్తులో మంచి రాజకీయ అవకాశం కేంద్ర మాజీ మంత్రి సర్వే సత్యనారాయణ మరియు కూకట్ పల్లి ఇంచార్జ్ బండి రమేష్ ఏసు ప్రభువు అందరికీ ఆదర్శం అని కేంద్ర మాజీ మంత్రి సర్వే సత్యనారాయణ అన్నారు. ఆసియాలో అతిపెద్ద కాలనీగా పేరుందిన కూకట్ పల్లి హౌసింగ్ బోర్డ్ కాలనీలోని టెంపుల్ బస్ స్టాండ్ లో జరిగిన సెమీ క్రిస్టమస్ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కేంద్ర మాజీ మంత్రి సర్వే సత్యనారాయణ మాట్లాడుతూ ఏసుక్రీస్తు తనకు ఎన్నో ఇబ్బందులు వచ్చిన నమ్మిన సిద్ధాంతం కోసం పనిచేశారని ఆయన పరోపకారి అని అన్నారు. ఆదర్శ భావలకు ప్రతిక అని కొనియాడారు. శేరి సతీష్ రెడ్డి నాయకత్వ లక్షణాలు ఉన్న నాయకుడని అన్నారు. ఎంత ఎదిగినా ఒదిగి ఉండే నాయకుడని, ప్రజా సమస్యలతో పాటు పేద ప్రజలు బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం ఆయన ఎంతో కృషి చేస్తారని అందుకే తాను కేంద్ర మంత్రిగా ఉన్న సమయంలో రాజకీయాల్లో ప్రోత్సహించానని తెలిపారు. భవిష్యత్తులో శేరి సతీష్ రెడ్డి ఎమ్మెల్యే అయ్యే అవకాశం ఉందని, ఆయనను రాజకీయంగా ప్రోత్సహిస్తానన్నారు. బండి రమేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం తలపెట్టిన ప్రజా సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకువెల్లి కాంగ్రెస్



కార్యకర్తలు పార్టీని మరింత బలోపేతం చేయాలని సూచించారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలలో ఇప్పటికే కొన్ని అమలయ్యాయని భవిష్యత్తులో కూడా గ్యారెంటీలు అమలు చేసి ప్రజా ప్రభుత్వం నిరంతరం అభివృద్ధి సంక్షేమ పథకాలు పేదలకు అందజేస్తుందన్నారు. రాబోయే గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో సైతం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు ఘన విజయం సాధించి గ్రేటర్ మేయర్ పీఠం కైవసం చేసుకోవడం ఖాయం అన్నారు. బండి రమేష్ మాట్లాడుతూ సతీష్ రెడ్డి చాలా సీనియర్ నాయకులు పార్టీకి కెపిహెచ్బి కల్చర్ అసోసియేషన్ తరపున కులమతాలకు అతీతంగా ఎన్నో కార్యక్రమాలు చేస్తున్నారు. సతీష్ ఏ కార్యక్రమం చేసిన అది విన్నుత్తంగాను ఎంతో డిసిప్లేన్ గాను చేస్తారు. కార్యక్రమంలో కెపిహెచ్బి కల్చర్ అసోసియేషన్ సభ్యుడు రాజేష్ గౌడ్, పాస్టర్ శామ్యూల్ స్టీఫెన్ మరియు కాంగ్రెస్ సీనియర్ నాయకులు బి సంజీవ రావు, మేకల మైకల్, డివిజన్ అధ్యక్షులు ప్రవీణ్ కుమార్, కృష్ణ రాజ్ పుత్, పొన్నం రజిత, మారుతి, ఏఎంసీ వైస్ చైర్మన్ ప్రకాష్ ముదిరాజ్, ఏఎంసి మెంబర్ ఫణి కుమార్, కూకట్పల్లి క్రిస్టియన్ కోఆర్డినేటర్ క్రిస్టోఫర్, కూకట్పల్లి కెపిహెచ్బి క్రిస్టియన్ అసోసియేషన్ ప్రెసిడెంట్ సునీల్, క్రిస్టియన్ కోఆర్డినేటర్ రవికుమార్, పాస్టర్ యేసు పాదం, సునీల్ యాదవ్, చున్ను పాషా ,రేష్మ, సంధ్య, యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ సలీం, జ్యోతి, శ్రీధర్ చారి, గిరి నాయుడు, రామకృష్ణారెడ్డి, బాబురావు, బాలరాజు, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ఆధ్వర్యంలో ముందస్తు క్రిస్మస్ వేడుకలు

**డిసెంబర్ 24 (తరంగాలు),మల్యాల**
మల్యాల మండల కేంద్రంలో రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం సూచన మేరకు అధికారికంగా క్రిస్మస్ వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో ముఖ్య అతిథిగా మల్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బత్తిని మల్లేశ్వరి, శ్రీనివాస్ గౌడ్, మల్యాల డిప్యూటీ తాసిల్దార్, గిరధావర్ తిరుపతి, సింగిల్ విండో చైర్మన్ తొట్ల చంద్రశేఖర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ముదాం మల్లేశం, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు శనిగరపు తిరుపతి, ఉపాధ్యక్షులు నాగులపేట సంజీవ్,



సుల్తాన్, సుదర్శన్, పాస్టర్లు వినయ్, ఏప్రియం, తదితరులు పాల్గొన్నారు.

తరంగాలు
Tharangalu Daily News Paper

# బిజినెస్

## అమ్మకాల ఒత్తిడితో మళ్లీ నష్టాల్లోకి జారుకున్న మార్కెట్లు..!



దేశీయ స్టాక్ మార్కెట్లు మంగళవారం స్వల్ప నష్టాల్లో ముగిశాయి. రూపాయి పతనంతో పాటు అమ్మకాల ఒత్తిడితో సూచీలు ఒడిదుడుకులను ఎదుర్కొన్నాయి. ముఖ్యంగా మెటల్, పీఎస్‌యూలో అమ్మకాలు కనిపించాయి. అదే సమయంలో చివరి సెషన్‌లో సూచీలు అమ్మకాలతో పతనమయ్యాయి. సెన్సెక్స్ ఉదయం 78,707.37 పాయింట్ల వద్ద లాభాల్లో ప్రారంభమైంది. ఇంట్రాడేలో 78,877.36 పాయింట్ల గరిష్ఠాన్ని తాకిన సెన్సెక్స్.. అత్యల్పంగా 78,397.79కి తగ్గింది. చివరకు 67.30 పాయింట్ల నష్టంతో 78,472.87 వద్ద ముగిసింది. నిఫ్టీ 25.80 పాయింట్లు తగ్గి.. 23,727.65 వద్ద స్థిరపడింది. ట్రేడింగ్‌లో దాదాపు 1,907 షేర్లు లాభాల్లో సాగగా.. మరో 1,926 షేర్లు పతనమయ్యాయి.నిఫ్టీలో పవర్ గ్రిడ్ కార్ప్, జేఎస్‌డబ్ల్యూ స్టీల్, ఎస్‌బీఐ లైఫ్ ఇన్సూరెన్స్, టైటాన్ కంపెనీ, ఎస్‌బీఐ నష్టాల్లో కొనసాగాయి. టాటా మోటార్స్, అదానీ ఎంటర్‌ప్రైజెస్, ఐషర్ మోటార్స్, బీపీసీఎల్, ఐటీసీ లాభాల్లో కొనసాగాయి. సెక్టార్లలో ఆటో, ఎఫ్ఎంసీజీ, ఆయిల్, గ్యాస్ రంగాల షేర్లలో కొనుగోళ్లు కనిపించాయి. ఐటీ, మీడియా, మెటల్, పీఎస్‌యూ బ్యాంక్‌లలో భారీగా అమ్మకాలు కనిపించాయి. బీఎస్ఈ మిడ్‌క్యాప్ ఇండెక్స్ ఫ్లాట్‌గా ముగియగా.. స్మాల్‌క్యాప్ ఇండెక్స్ 0.3 శాతం పెరిగింది. ఇక క్రిస్మస్ సందర్భంగా బుధవారం స్టాక్ మార్కెట్లు మూతపడనున్నాయి. గురువారం మళ్లీ యథావిధిగా కొనసాగనున్నాయి.

# మార్కెట్లోకి వివో వై29 5జీ.. ధరెంతంటే..?!

ప్రముఖ స్మార్ట్ ఫోన్ల తయారీ సంస్థ వివో తన వివో వై29 5జీ ఫోన్‌ను మంగళవారం భారత్ మార్కెట్లో ఆవిష్కరించింది. 44వాట్ల వైర్డ్ ఫాస్ట్ చార్జింగ్ మద్దతుతో 5,500 ఎంఏహెచ్ కెపాసిటీ గల బ్యాటరీతో వస్తోంది. ఈ మిడ్ రేంజ్ ఫోన్ 'మిలిటరీ గ్రేడ్' డ్యూరబిలిటీ కలిగి ఉంటుంది. దేశంలో నాలుగు ర్యామ్- స్టోరేజీ ఆప్షన్లలో లభిస్తుంది. వివో వై29 5జీ ఫోన్ 4 జీబీ ర్యామ్ విత్ 128 జీబీ స్టోరేజీ వేరియంట్ రూ.13,999, 6జీబీ ర్యామ్ విత్ 128 జీబీ స్టోరేజీ వేరియంట్ రూ.15,499, 8 జీబీ ర్యామ్ విత్ 128 జీబీ స్టోరేజీ వేరియంట్ రూ.16,999, 8 జీబీ ర్యామ్ విత్ 256 జీబీ స్టోరేజీ వేరియంట్ రూ.18,999లకు లభిస్తుంది. ఎస్బీఐ కార్డు, ఐడీఎఫ్సీ ఫస్ట్ బ్యాంక్, యెస్ బ్యాంక్, బ్యాంక్ ఆఫ్ బరోడా తదితర సెలెక్టెడ్ బ్యాంక్ క్రెడిట్ కార్డులపై కొనుగోలు చేసిన వారికి రూ.1,500 వరకూ క్యాష్ బ్యాక్ ఆఫర్ ఉంది. రూ.1399తో ఈఎంఐ ఆప్షన్ కూడా ఉంది. దీంతోపాటు వీ-షీల్డ్ డివైజ్ ప్రొటెక్షన్ కూడా ఉంటది. డైమండ్ బ్లాక్, గ్లాసియర్ బ్లూ, టైటానియం గోల్డ్ రంగుల్లో లభిస్తుందీ



ఫోన్. వివో ఇండియా వెబ్‌సైట్ ద్వారా ఈ ఫోన్ కొనుగోలు చేయొచ్చు.వివో వై29 5జీ ఫోన్ ఆండ్రాయిడ్ 14 బేస్డ్ ఫన్ టచ్ ఓఎస్ 14 వర్షన్ పై పని చేస్తుంది. 120 హెర్ట్జ్ రీఫ్రెష్ రేట్ తోపాటు 6.68 అంగుళాల హెచ్డీ (720ఐ1608 పిక్సెల్స్) ఎల్‌సీడీ స్క్రీన్, 1000 నిట్స్ బ్రైట్ నెస్, 264 పీపీఐ పిక్సెల్ డెన్సిటీ ఉంటుంది. 6 ఎన్ఎం ఒక్టాకోర్ మీడియాటెక్ డైమెన్సిటీ 6300 ఎస్వోసీ ప్రాసెసర్ తో పని చేస్తుంది. ర్యామ్ ను బట్టి వర్చువల్ గా అదనంగా 8 జీబీ ర్యామ్ పెంచుకోవచ్చు. మైక్రో ఎస్డీ కార్డు సాయంతో ఒక టిగా బైట్ వరకూ స్టోరేజీ కెపాసిటీ విస్తరించొచ్చు. వివో వై29 5జీ ఫోన్ 50-మెగా పిక్సెల్ ప్రైమరీ సెన్సర్, 0.08 మెగా పిక్సెల్ సెకండరీ సెన్సర్ కెమెరా, సెల్ఫీలూ వీడియో కాల్స్ కోసం 8-మెగా పిక్సెల్ సెన్సర్ కెమెరా ఉంటాయి. డైనమిక్ లైటింగ్‌కు మద్దతుగా రింగ్ వంటి ఎల్ఈడీ ఫ్లాష్ యూనిట్ ఉంటాయి. 44 వాట్ల వైర్డ్ ఫాస్ట్ చార్జింగ్ మద్దతుతో 5500 ఎంఏహెచ్ కెపాసిటీ గల బ్యాటరీతో వస్తుందీ ఫోన్. 79 నిమిషాల్లో 100 శాతం చార్జింగ్ అవుతుంది. సెక్యూరిటీ కోసం సైడ్ మౌంటెడ్ ఫింగర్ ప్రింట్ సెన్సర్ ఉంటుంది. 5జీ, డ్యుయల్ బాండ్ వై-ఫై, బ్లూటూత్ 5.4, జీపీఎస్, ఓటీజీ, ఎఫ్ఎం, యూఎస్బీ టైప్ సీ పోర్ట్, 3.5 ఎంఎం ఆడియో జాక్ కనెక్టివిటీ కలిగి ఉంటుంది. యాక్సెలరో మీటర్, ఈ-కంపాస్, అంబియెంట్ సెన్సర్, ప్రాగ్జిమిటీ సెన్సర్ ఉంటాయి.

## ఫిబ్రవరి 1న కేంద్ర బడ్జెట్.. ఆర్థిక నిపుణులతో ప్రధాని భేటీ..!

వచ్చే ఏడాది పార్లమెంట్‌లో కేంద్ర ప్రభుత్వం బడ్జెట్ ప్రవేశపెట్టనున్నది. బడ్జెట్‌కు సంబంధించి అభిప్రాయాలు, సూచనలను స్వీకరించేందుకు ప్రధాని నరేంద్ర మోదీ ఆర్థికవేత్తలు, నిపుణులతో సమావేశమయ్యారు. ఫిబ్రవరి 1న లోక్‌సభలో ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ 2025-26 బడ్జెట్‌ను పార్లమెంట్‌లో ప్రవేశపెడుతారు. ఈ సమావేశంలో సీతారామన్, నీతి ఆయోగ్ వైస్ చైర్మన్ సుమన్ బేరీ, నీతి ఆయోగ్ సీఈవో బీవీఆర్ సుబ్రహ్మణ్యం, ముఖ్య ఆర్థిక సలహాదారు అనంత నాగేశ్వరన్, సుర్జిత్ భల్లా, డీకే జోషి సహా ప్రముఖ ఆర్థికవేత్తలు సమావేశానికి



హాజరయ్యారు.ఇదిలా ఉండగా భారతదేశ 2024-25 ఆర్థిక వృద్ధి మందగమనం నేపథ్యంలో ప్రధాని సమావేశం నిర్వహిస్తున్నారు. సెప్టెంబర్ త్రైమాసికంలో భారత ఆర్థిక వృద్ధి 5.4 శాతానికి పడిపోయింది. దాదాపు రెండేళ్ల కనిష్ఠానికి చేరింది. ఆర్‌బీఐ, రేటింగ్ ఏజెన్సీల అంచనాల కంటే ఘోరంగా తగ్గింది. గతేడాది ఇదే త్రైమాసికంలో జీడిపి ఏకంగా 8.1 శాతం పెరుగుదల చోటుచేసుకుంది. గడిచిన ఏప్రిల్-జూన్ త్రైమాసికంలో 6.7 శాతానికి పరిమితమైంది. ఈ రెండింటితోనూ పోల్చినా జీడీపీ భారీ తగ్గుదల నమోదవడం ఆందోళన కలిగిస్తున్నది. మరోవైపు రేటింగ్ ఏజెన్సీలు కూడా 6శాతం ఎగువన వృద్ధి ఉండొచ్చని అంచనా వేయగా.. వాటి కంటే తక్కువగా పడిపోవడం గమనార్హం.

# ఎట్టకేలకు చాంపియన్స్ ట్రోఫీ షెడ్యూల్ విడుదల.. ఫిబ్రవరి 23న భారత్-పాక్ మ్యాచ్

ఎట్టకేలకు ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ షెడ్యూల్ విడుదలైంది. వచ్చే ఏడాది పాక్ వేదికగా చాంపియన్స్ ట్రోఫీ జరుగనున్న విషయం తెలిసిందే. ట్రోఫీ షెడ్యూల్‌ను మంగళవారం ఐసీసీ విడుదల చేసింది. ఈ ఐసీసీ ఈవెంట్ ఫిబ్రవరి 19న మొదలవనున్నది. తొలి మ్యాచ్‌లో ఆతిథ్య పాకిస్థాన్ కరాచీలో న్యూజిలాండ్‌తో తలపడనున్నది. పాకిస్థాన్ చివరి లీగ్ మ్యాచ్ ఫిబ్రవరి 27న బంగ్లాదేశ్‌తో రావల్పిండిలో ఆడుతుంది. ఛాంపియన్స్ ట్రోఫీలో భారత్-పాకిస్థాన్ మధ్య లీగ్ మ్యాచ్ ఫిబ్రవరి 23 (ఆదివారం) జరుగనున్నది. మెగా టోర్నీలో మొత్తం ఎనిమిది జట్లు పాల్గొననున్నాయి. ఇందులో గ్రూప్-ఏలో భారత్, పాకిస్థాన్, బంగ్లాదేశ్, న్యూజిలాండ్ ఉన్నాయి. గ్రూప్-బీలో దక్షిణాఫ్రికా, ఆస్ట్రేలియా, ఆఫ్ఘనిస్థాన్, ఇంగ్లండ్ జట్లు ఉన్నాయి. ఐసీసీ ఈవెంట్‌లో భారత్‌లో తొలి మ్యాచ్‌ని ఫిబ్రవరి 20న బంగ్లాదేశ్‌తో తలపడనున్నది. ఆ తర్వాత పాక్‌తో.. మార్చి 2న న్యూజిలాండ్‌తో ఆడుతుంది. భారత్ మ్యాచులన్నీ దుబాయి వేదికగా




జరుగనున్నాయి. భారత్ మ్యాచులు మినహా మిగతా మ్యాచులన్నీ పాక్ వేదికగా జరుగుతున్నాయి. మార్చి 4, మార్చి 5 తేదీల్లో రెండు సెమీఫైనల్స్ జరుగుతున్నాయి. రెండు సెమీ ఫైనల్స్‌కు రిజర్వ్ డే ఉంటుంది. మార్చి 9న ఫైనల్‌కు సైతం రిజర్వ్ డే ఉంటుంది. భారత్ సెమీస్‌కు అర్హత సాధిస్తే.. ఆ మ్యాచులన్నీ దుబాయిలోనే జరుగుతాయి. టీమిండియా క్వాలిఫై కాకపోతే పాక్‌లోనే జరుగుతాయి. టీమిండియా ఫైనల్‌కు చేరుకోకపోతే ఫైనల్ లాహోర్ స్టేడియంలో జరుగుతుంది. భారత్ టైటిల్ రేసులో నిలిస్తే యూఏఈలో జరగనుంది. భారత జట్టును పాక్‌కు పంపేందుకు కేంద్రం నిరాకరించడంతో బీసీసీఐ హైబ్రిడ్ మోడల్‌లో నిర్వహించాలని పట్టుబట్టింది. ఈ క్రమంలో ఐసీసీ పాక్‌ను ఒప్పించింది. అయితే, పాక్ సైతం షరతులు విధించింది. 2024-27 వరకు భారత్‌లో జరిగే ఐసీసీ ఈవెంట్స్‌ని సైతం హైబ్రిడ్ మోడల్‌లో నిర్వహించాల్సిందేనని పట్టుబట్టగా.. అందుకు ఐసీసీ, బీసీసీఐ అంగీకారం తెలిపాయి. దాంతో ఐసీసీ ఈవెంట్లలో ఈ రెండు జట్లు తటస్థ వేదికల్లో తలపడనున్నాయి.

# స్పోర్ట్స్

## ఎవరు ఎక్కడ బ్యాటింగ్‌కి వస్తారు..? క్లారిటీ ఇచ్చిన రోహిత్ శర్మ



ఈ నెల 26 నుంచి భారత్-ఆస్ట్రేలియా మధ్య మెల్‌బోర్న్ వేదికగా బాక్సింగ్ డే టెస్ట్ మొదలవనున్నది. ఐదు టెస్టుల సిరీస్‌లో ప్రస్తుతం రెండు జట్లు చెరో మ్యాచ్‌ను నెగ్గగా.. మరో టెస్ట్ డ్రాగా ముగిసింది. మెల్‌బోర్న్ క్రికెట్ గ్రౌండ్‌లో జరిగే టెస్ట్‌కు ముందు టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ మంగళవారం మీడియా సమావేశం నిర్వహించాడు. నాలుగో టెస్ట్‌కు ముందు ప్రాక్టీస్ సమయంలో మోకాలికి గాయంపై వస్తున్న వార్తలను తోసిపుచ్చాడు. తాను పూర్తిగా ఫిట్‌గా ఉన్నానని చెప్పాడు. ఇక అదే సమయంలో బ్యాటింగ్ ఆర్డర్‌లో సందేహాలను సైతం నివృత్తి చేశాడు. ఆదివారం ఎంసీజీలో ప్రాక్టీస్ చేస్తున్న సమయంలో రోహిత్ ఎడమ మోకాలికి బంతికి తగలడంతో మ్యాచ్‌కు అందుబాటులో ఉంటాడా? అనే అనుమానాలు తలెత్తాయి. ఈ క్రమంలో హిట్‌మ్యాన్ స్పందిస్తూ ప్రస్తుతం మోకాలు బాగానే ఉందని చెప్పాడు. ఈ సందర్భంగా పలువురు ఆటగాళ్ల ఫామ్‌పై మీడియా అడిగిన ప్రశ్నలకు సమాధానాలు ఇచ్చాడు. ఫాస్ట్ బౌలర్ జస్ప్రీత్ బుమ్రా గురించి రోహిత్ మాట్లాడాడు. అతనితో చాలా సమయం గడిపానని.. ఎన్నో మ్యాచులు ఆడానని చెప్పాడు. ఈ క్రమంలో అతను ఎలా ఆలోచిస్తాడో తెలుసునని తెలిపాడు. అలాంటి ఆటగాడు ఉండడం జట్టుకు ఎంతో మేలు చేస్తుందన్నాడు. ఎవరు ఎక్కడ బ్యాటింగ్ చేస్తారోనని ఆందోళన చెందొద్దని అభిమానులకు సూచించాడు. తాను ఇక్కడ చర్చించే విషయం కాదని.. జట్టుకు ఏది మంచిదో అదే చేస్తానని కెప్టెన్ చెప్పాడు. విరాట్ కోహ్లీ ఫామ్‌పై సైతం స్పందించాడు. 'ఆఫ్ స్టంప్ వెలువపల బంతులను ఎదుర్కోవడంలో ఇబ్బందిపడుతున్నాడు' ప్రశ్నకు.. విరాట్ ఓ గొప్ప బ్యాట్స్‌మెన్ అని.. సమస్యను అధిగమించేందుకు ఓ మార్గాన్ని కనుగొంటాడని ఆశాభావం వ్యక్తం చేశాడు

# మనూను క్రికెటర్‌ను చేయాల్సింది..

### ఖేల్‌రత్న నామినీ లిస్ట్‌లో చోటు దక్కకపోవడంపై షూటర్ తండ్రి ఆవేదన

దేశ క్రీడా రంగ ప్రతిష్ఠాత్మక అవార్డు ధ్యాన్‌చంద్ ఖేల్‌రత్న విజేతలను కేంద్రం త్వరలో ప్రకటించనుంది. అయితే, ఈ పురస్కారానికి సిఫారసు చేసిన జాబితా నిన్న బయటకు వచ్చిన విషయం తెలిసిందే. ఈ జాబితాలో ఈ ఏడాది పారిస్‌లో జరిగిన ఒలింపిక్స్‌లో రెండు పతకాలు సాధించి చరిత్ర సృష్టించిన స్టార్ షూటర్ మనూ భాకర్ (%మీఖఅబ దీష్ఘుఎవతీ%) పేరు లేకపోవడం సంచలనం రేపుతోంది. ఈ అంశంలో కేంద్రంపై ప్రతిపక్షాలు తీవ్ర విమర్శలు చేస్తున్నాయి. అయితే, పురస్కారానికి ఇంకా తుది ప్రతిపాదనల జాబితా సిద్ధం కాలేదని, అందులో మను




పేరు ఉండే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని కేంద్ర క్రీడా మంత్రిత్వ శాఖ వర్గాలు చెబుతున్నాయి.ఇదే సమయంలో ఆమె ఈ అవార్డు కోసం అసలు దరఖాస్తు చేసుకోలేదనే వార్తలు వస్తున్నాయి. కానీ మనూ ఈ అవార్డుకు దరఖాస్తు చేసిందని మర్చంట్ నేవీలో చీఫ్ ఇంజినీర్ అయిన షూటర్ తండ్రి రామ్ కిషన్ చెబుతుండడం గమనార్హం. ఈ అంశంలో రామ్‌కిషన్ తీవ్ర నిరుత్సాహానికి గురైనట్లు తెలుస్తోంది. తన కుమార్తెను షూటర్‌ను కాకుండా క్రికెటర్‌ను చేసి ఉండాల్సిందని.. అప్పుడు మనూకు మరింత గుర్తింపు వచ్చేదని వ్యాఖ్యానించారు.

# ఈ సారి హిట్ పక్కా అంటున్న ఆది సాయికుమార్ శంబాల లుక్



హిట్టు, ఫ్లాపులతో సంబంధం లేకుండా సినిమాలు చేసుకుంటూ వెళు_న్న యాక్టర్లలో ఒకరు ఆదిసాయికుమార్ . చాలా కాలంగా సరైన బ్రేక్ కోసం ఎదురుచూస్తున్న ఆది ఈ సారి మాత్రం పక్కా ప్లాన్‌తో వస్తున్నాడని తాజా సినిమా లుక్ క్లారిటీ ఇచ్చేస్తుంది. ఆది నటిస్తోన్న తాజా ప్రాజెక్ట్ శంబాల . డిసెంబర్ 23న ఆది సాయికుమార్ పుట్టినరోజు సందర్భంగా మేకర్స్ శంబాల ఫస్ట్ లుక్ లాంచ్ చేశారని తెలిసిందే. మంటల మధ్యలో నుంచి సైకిల్‌పై వస్తున్న ఆది లుక్ నెట్టింట క్యూరియాసిటీ పెంచుతూ.. సినిమాపై సూపర్ హైప్ క్రియేట్ చేస్తోంది.ఏ యాడ్ ఇన్‌ఫినిటీ ఫేం యుగంధర్ ముని ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నాడు. ఈ చిత్రంలో అర్చనా అయ్యర్ హీరోయిన్‌గా నటిస్తోంది. షైనింగ్ పిక్చర్స్ బ్యానర్‌పై రాజశేఖర్, అన్నభీమోజు, మహిధర్ రెడ్డి భారీ బడ్జెట్‌తో తెరకెక్కిస్తున్నారు. ఇదివరకెన్నడూ టచ్ చేయనట్వంటి పాయింట్, స్టోరీతో ఈ సూపర్ న్యాచురల్ థ్రిల్లర్ రాబోతుంది. ఈ చిత్రంలో ఆది జియో సైంటిస్ట్‌గా కనిపించనున్నాడు. హాలీవుడ్ స్థాయి టెక్నికల్ వాల్యూస్‌తో.. విజువల్ ఫీస్ట్‌లా సినిమా ఉండబోతుందని ఫిలింనగర్ సర్కిల్ సమాచారం. ఈ మూవీకి శ్రీమ్ మద్దూరి సంగీతం అందిస్తున్నారు. ప్రభాస్ నటించిన కల్కి 2898 ఏడీలో శంబాల ప్రపంచం ఎంత పాపులర్ అయ్యిందో తెలిసిందే. ఇప్పుడిదే పేరుతో సినిమా చేస్తూ ఈ సారి హిట్ పక్కా అంటూనే.. సూపర్ బజ్ క్రియేట్ చేస్తున్నాడు ఆది సాయికుమార్.





# హైప్ పెంచేస్తున్న నిఖిల్ ది ఇండియా హౌస్ లుక్

టాలీవుడ్ నిఖిల్ బ్యాక్ టు బ్యాక్ సినిమాలతో బిజీగా ఉన్నాడని తెలిసిందే. ఈ టాలెంటెడ్ యాక్టర్ నటిస్తున్న సినిమాల్లో ఒకటి 'ది ఇండియా హౌస్' . స్టార్ హీరో రాంచరణ్ సమర్పిస్తున్నఈ సినిమాకు రామ్‌వంశీ కృష్ణ దర్శకత్వం వహిస్తున్నాడు. సయీ మంజ్రేకర్ ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది.చాలా రోజుల తర్వాత మేకర్స్ ఫస్ట్ లుక్ రూపంలో ఆసక్తికర అప్‌డేట్ అందించారు. సయీ మంజ్రేకర్‌కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేస్తూ ఈ మూవీ నుంచి ఆమె పాత్రను పరిచయం చేశారు. సయీ మంజ్రేకర్ ఇందులో సతి పాత్రలో నటిస్తుండగా.. నీలం రంగు చీరలో తెలుగుదనం ఉట్టిపడేలా కనిపిస్తోంది. 1905 బ్యాక్‌డ్రాప్‌లో పీరియాడిక్ డ్రామా నేపథ్యంలో లవ్, రెవల్యూషనరీ ఎలిమెంట్స్‌తో సాగే కథాంశంతో ఈ చిత్రం రాబోతుంది. ఈ మూవీలో బాలీవుడ్ దర్శకనిర్మాత అనుపమ్ ఖేర్ కీలక పాత్రలో నటిస్తున్నాడు. ఈ మూవీని వీ మెగా పిక్చర్స్, అభిషేక్ అగర్వాల్ ఆర్ట్స్ పతాకాలపై విక్రమ్ రెడ్డి, అభిషేక్ అగర్వాల్ సంయుక్తంగా నిర్మిస్తున్నారు. ఈ చిత్రానికి మయాంక్ సహనిర్మాతగా వ్యవహరిస్తున్నారు. ఈ మూవీ కర్ణాటకలోని హంపి విరూపాక్ష దేవాలయంలో పూజా కార్యక్రమాలతో మొదలు కాగా.. ఈ వీడియో ఇప్పటికే నెట్టింట చక్కర్లు కొడుతోంది. భారతీయ కథను గ్లోబల్ ఆడియెన్స్‌కు అందిస్తుండటం ఎక్జయిటింగ్‌గా ఉంది. ఈ సినిమా ప్రపంచంలో ప్రతీ ఒక్కరికీ కనెక్ట్ అవుతుందంటూ రాంచరణ్ ఇప్పటికే ట్వీట్ చేసి సినిమాపై అంచనాలు పెంచేశాడని తెలిసిందే.

# స్టన్నింగ్‌గా కిచ్చా సుదీప్ మాక్స్ ట్రైలర్

ఈగ ఫేం, కన్నడ స్టార్ యాక్టర్ కిచ్చా సుదీప్ విక్రాంత్ రోన తర్వాత ప్రేక్షకుల ముందుకు రాబోతున్న చిత్రం మాక్స్ . విజయ్ కార్తికేయన్ ( డైరెక్ట్ (డెబ్యూ) చేస్తున్న మాక్స్ మూవీ టైటిల్ టీజర్ ఇప్పటికే నెట్టింట వైరల్ అవుతోంది. ఈ చిత్రం డిసెంబర్ 27న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానుంది. ఈ నేపథ్యంలో మేకర్స్ తాజాగా మూవీ ట్రైలర్‌ను లాంచ్ చేశారు. మా పొలిటికల్ కెరీర్‌కు ఈ రాత్రి చాలా ఇంపార్టెంట్.. అంటూ సాగే డైలాగ్స్‌తో మొదలైంది ట్రైలర్. సార్ మా అమ్మాయి కనబడటం లేదండి.. ఒక్కతే కూతురు సార్ అని ఓ తల్లి వేడుకుంటోంది. ఈ ఒక్క రోజు రాత్రే స్వచ్ఛ భారత్ కార్యక్రమం చేపడుతాం. సేవ పేరుతో రాజకీయాల్లోకి వచ్చే ప్రతీ పకోడిగాడు సమాజసేవకుడే.. మొత్తం క్లీన్ చేద్దాం.. అంటూ సాగుతున్న సంభాషణలు సినిమాపై క్యూరియాసిటీ పెంచుతున్నాయి. ఇప్పటికే లాంచ్ చేసిన మాక్స్ గ్లింప్స్‌లో.. రాబోయే వాళ్ళు అగ్ని పర్వతం నుంచి తప్పించుకోవచ్చు. భూకంపం నుంచి తప్పించుకోవచ్చు.. తుఫాన్ నుంచి తప్పించుకోవచ్చు. సునామీ నుంచి కూడా తప్పించుకోవచ్చు కానీ వీడితో పెట్టుకుంటే సావు లేని వరంతో పుట్టినోడు కూడా చచ్చిపోతాడు.. అంటూ కిచ్చాసుదీప్ క్యారెక్టర్‌ను ఎలివేట్ చేసే సన్నివేశాలు సినిమాపై అంచనాలు అమాంతం పెంచేస్తున్నాయి






# సముద్ర తీరాన సూర్య, పూజాహెగ్డే..

## సూర్య 44 క్రిస్మస్ గిఫ్ట్ టైం ఫిక్స్

కోలీవుడ్ స్టార్ హీరో సూర్య కాంపౌండ్ నుంచి వరుస సినిమాలొస్తున్నాయని తెలిసిందే. వీటిలో మోస్ట్ ఎవెయిటెడ్ క్రేజీ సినిమా సూర్య 44 . స్టార్ డైరెక్టర్ కార్తీక్ సుబ్బరాజు దర్శకత్వం వహిస్తున్నాడు. ఈ చిత్రంలో పూజాహెగ్డే హీరోయిన్‌గా నటిస్తోంది. కాగా సినిమా నుంచి మూవీ లవర్స్ ఎదురుచూస్తున్న క్రేజీ వార్త రానే వచ్చింది. సూర్య 44 టైటిల్ టీజర్‌ను క్రిస్మస్ కానుకగా రేపు ఉదయం 11 గంటలకు లాంచ్ చేయనున్నట్టు ప్రకటిస్తూ ఓ లుక్ షేర్ చేశారుసముద్రతీరాన బెంచ్‌పై పూజాహెగ్డే కూర్చొని ఉండగా.. పక్కనే సముద్రంవైపు గులకరాళ్లు విసురుతుండటం చూడొచ్చు. క్రిస్మస్ కానుకగా గట్టిగానే ప్లాన్ చేశాడని ప్లాన్ చేశాడని తాజా లుక్ చెప్పకనే చెబుతోంది. ఈ చిత్రానికి సంతోష్ నారాయణన్ మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందించబోతున్నాడు. సూర్య హెూం బ్యానర్ 2డీ ఎంటర్‌టైన్‌మెంట్‌పై ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ మూవీలో పాపులర్ మలయాళ నటుడు జోజు జార్జ్ కీలక పాత్ర పోషిస్తున్నాడు. పీరియాడిక్ వార్ అండ్ లవ్ బ్యాక్ డ్రాప్‌లో రాబోతున్న ఈ చిత్రానికి తిరు, 24, పేటా ఫేం సినిమాటోగ్రఫర్ డీవోపీగా వర్క్ చేస్తున్నాడు. ఈ చిత్రంలో సీనియర్ హీరోయిన్ శ్రియా శరణ్ స్పెషల్ సాంగ్ ఉండనుంది. ఈ పాటను గోవాలో వేసిన స్పెషల్ సెట్‌లో చిత్రీకరించినట్టు కోలీవుడ్ సర్కిల్ సమాచారం.యాక్షన్ ఎలిమెంట్స్‌తో సాగే ప్రేమ కథ నేపథ్యంలో వస్తోన్న ఈ చిత్రాన్ని 2025 ఏప్రిల్‌లో విడుదల చేయనున్నట్టు వార్తలు వస్తుండగా.. మేకర్స్ నుంచి క్లారిటీ రావాల్సి ఉంది.

Printed,Published by,Owened by GADDAM NAGARAJU & Printed at ,arun publication ,HNO 51/1 indhiramma colony,phase 1,nizampet, Hyderabad RNI. NO TELTEL/2022/83463 & Published at .HNO 3-123shivanagar colony,Ellanda, Wardhannapet, warangal 506313.. telangana
EDITOR : GADDAM NAGARAJU . CELL :9494923460 . Website : WWW.tharangalu.com Email : nagarajugaddam009@gmail.com